




# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్








www.prajaveekshanam.in | సంపుటి:16 | సంచిక :274 | 28 శుక్రవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## ఖేలో ఇండియా సంవాద్

- దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం
- క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ,ఆగస్ట్27( ప్రజా వీక్షణం)

: దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నిర్వ హించిన ఖేలో ఇండియా సంవాద్ కార్య క్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అలథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనం తరం యువతను ఉద్దేశించి ప్రసం గించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పు కొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీ స్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవస రమని మోదీ పేర్కొన్నారు.

...మిగతా 2 లో...






## నేడు ఎథిక్స్ కమిటీ సమావేశం

- కడియంపై వ్యాఖ్యలపై కౌశిక్ రెడ్డికి నోటీసులు
- కౌశిక్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నంపై వేముల ఆగ్రహం

హైదరాబాద్,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఎథిక్స్ కమిటీ నోటీసులు జారీ చేసింది. స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చేసిన వ్యాఖ్యలపై ఆగస్ట్ 29న అసెంబ్లీ కమిటీ హాల్1లో ఉదయం 11 గంటలకు ఎథిక్స్ కమిటీ భేటీ కానున్నది.

...మిగతా 2 లో...

# ఐకానిక్ సస్పెన్షన్...

# బ్రిడ్జి నిర్మాణం...

## - మీరాలం చెరువుకు మహర్దశ...

### పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పనులను పరిశీలించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):

హైదరాబాద్ నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

...మిగతా 2 లో...



## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

- మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):

లోక్‌సభ నియోజకవర్గాలను యధా విధిగా కొన సాగిస్తూ, మహిళా రిజర్వే షన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమి టేషన్‌పై వెంటనే అఖిల పక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమను కుంటున్నారో చర్చి ంచాలని కూడా అన్నారు. నియోజ కవర్గాల పునర్వి భజనపై కాంగ్రెస్ అధ్య క్షుడు మల్లి కార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్ల పాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

- అధిష్టానం తీసుకునే నిర్ణయం అందరికీ శిరోధార్యం
- కాంగ్రెస్‌లో వ్యక్తిగత కోపాలకు తావు లేదన్న మహేశ్ గౌడ్

నిజామాబాద్,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):

మంత్రి కొండా సురేఖ అంశం కాం గ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపు తున్న విషయం తెలిసిందే. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా..

...మిగతా 2 లో...





మన పత్రికలో పాఠకులకు
రిపోర్టర్లకు శ్రేయోభిలాషులకు
రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు


# హన్మకొండలో

# బిఆర్ఎస్ ధర్నా

## హరీష్ రావు అరెస్టుతో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు

వరంగల్,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):

బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది.

...మిగతా 2 లో...



ప్రజావీక్షణం దినపత్రిక

## నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు..!

మొదటిపేజీ తరువాయి

వారిలో 85 మంది భద్రతా సిబ్బంది కాగా.. 162 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 579 పర్యాటకులు ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ భారీ విపత్తు తీవ్రతను అంచనా వేస్తున్నాం అని ఖనాల్ పేర్కొన్నారు. అటు టిబెట్ వైపు 588 మంది గల్లంతయ్యారు. వారిలో 260 మంది విదేశీయులే. హిమాలయాల్లో కరిగిన మంచు జలవనరుల్లో నీటి మట్టాలను పెంచుతుందని, ఇప్పుడు మనందరం చూసింది అదేనని నేపాల్ మంత్రి అన్నారు. ఈ వరద మరింత దిగువకు ప్రవహించి ఉంటే.. భారత రాష్ట్రాలపైనా ప్రభావం పడేందని తెలిపారు. గతంలోనూ ఇలా జరిగిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. భారత్, చైనా, నేపాల్, భూటాన్ పర్యావరణపరంగా అనుసంధానమై ఉన్నాయని, ఈ దేశాలు తమ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు సంభవించిన వరద గురించి చైనాకు ముందే తెలిసినా నేపాల్‌ను అప్రమత్తం చేయలేదని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి స్పందన వచ్చింది. ఈ వరదల్లో ఈశా ఫౌండేషన్‌కు చెందిన దాదాపు 80 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. దీనిపై సద్గురు జగ్గీ వాసుదేవ్ స్పందించారు. సహాయక చర్యల్లో సహకరించేందుకు తనతోపాటు మరికొంతమంది వాలంటీర్లను అనుమతించాలని చైనా అధికారులను కోరారు. ప్రకృతి విపత్తుతో అల్లకల్లోమైన హిమాలయ దేశానికి భారత్ ఆపన్న హస్తం అందించింది. రెండు విమానాల్లో 47.5 టన్నుల సహాయక సామగ్రితో పాటు రెస్క్యూ బృందాలను ఖాట్మాండూకు పంపింది.

## హన్మకొండలో బీఆర్ఎస్ ధర్నా

మొదటిపేజీ తరువాయి

హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

## ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273 (50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. సమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

## ఖేలో ఇండియా సంవాద్

మొదటిపేజీ తరువాయి

భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిధ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

## ఎఐసిసి పరిధిలో కొండా సురేఖ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి

కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ ఉందని, అయితే అది క్రమశిక్షణకు లోబడి ఉండాలన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే కాంగ్రెస్‌లోనే స్వేచ్ఛ ఎక్కువన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. ఇకపోతే తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనకు సర్ నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కంచికచర్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ వర్కర్ల ఆవేదన.. 4 నెలలుగా పెండింగ్‌లో వేతనాలు!

కంచికచర్ల, ఆగస్టు 27:(ప్రజా వీక్షణం)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతూ, పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్ల బతుకులు దయనీయంగా మారాయి. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యపై స్పందించిన సిఐటియు (సీఐటీయూ ) నాయకులు, శానిటేషన్ కార్మికులతో కలిసి కంచికచర్ల మండల ఎంఈఓ బాలాజీకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కంచికచర్ల మండల సిఐటియు నాయకులు గోపినాయక్ మాట్లాడుతూ.. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లను శుభ్రం చేస్తూ ప్రాంగణంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు అనారోగ్యం పాల?కుండా కాపాడటంలో వీరు ముఖ్య పాత్ర పోషిస్తున్నప్పటికీ, అత్యంత కీలకమైన విధులు నిర్వహిస్తున్న వీరికి అతి తక్కువ వేతనం ఇచ్చి పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చే అరకొర వేతనం కూడా గత 4 నెలల నుంచి పెండింగ్‌లో ఉండటంతో వీరి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. శానిటేషన్ కార్మికులందరూ కూడా దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన పేద మహిళలేనని, కావున వీరి పరిస్థితిని అర్థం చేసుకుని బకాయి ఉన్న 4 నెలల వేతనాలను వెంటనే ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా, ప్రతి నెలా మొదటి వారంలో క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల నాయకులు బెజ్జం భూషణం, శానిటేషన్ కార్మికులు యశోద, రోజా, శీనమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో గంజాయి రాయుళ్లు

- డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు
- ముత్తుపదార్థులకు దూరంగా ఉండాలి
- త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):

కొత్తగూడెం త్రీ టౌన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించి గురువారం అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మత్తు పదార్థాల వినియోగం నుంచి వారిని బయటకు తీసుకువచ్చి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్ఓ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ ఇంద్రసేన రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలని వారి ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయం సరఫరా రవాణా వినియోగానికి పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని కేవలం శిక్షించడం మాత్రమే కాకుండా అవసరమైన సందర్భాల్లో చికిత్స పునరావాసం అందించడం ద్వారా వారిని తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ విక్రయం సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్‌హెచ్ఓ ఇంద్రసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు.




## నేడు ఎథిక్స్ కమిటీ సమావేశం

మొదటిపేజీ తరువాయి

కౌశిక్ రెడ్డిపై వచ్చిన ఫిర్యాదుపై కమిటీ విచారించనున్నది. కాగా, 'ఎథిక్స్ కమిటీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ప్రతిపక్షంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బలిచేసేందుకు కుట్రలు చేస్తున్నదని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.నిండు శాసనసభలో బడివే, పండబెట్టి తొక్కుతా, బట్టలూడదీసి కొడుతా, మా దగ్గర కండలు తిరిగినోళ్లున్నరు.. బోర్ల వేసి కొడ్తం.. అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 'అరేయ్ తోలుతీస్తా, బయట తిరుగనివ్వను' అని దానం నాగేందర్, 'పదికత్తులు లేస్తే మీ తలలు తెగుతయ్.. కత్తులతో కోలాటమాడుతా' అని మందుల సామేల్ బెదిరింపులు, ఎమ్మెల్యే వీర్నపల్లి శంకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ అసభ్య సైగలు ఎథిక్స్ కమిటీ కిందికి రావా? అని సూటిగా ప్రశ్నించారు. వారు మాట్లాడిన మాటలు, చేసిన చేష్టల వీడియోలు చూపుతూ ధ్వజమెత్తారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనపై చర్చించి చర్యల సిఫార్సుకు ఈ నెల 29న ఎథిక్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటుచేసినట్టు నోటీసు వచ్చిందని, అయితే కౌశిక్ వ్యవహారాన్ని సిఫార్సు చేసిన సమయంలో ఎథిక్స్ కమిటీ మనుగడలో లేదని తెలిపారు. అసలు కమిటీ లేనప్పుడు ఆ వ్యవహారాన్ని ఎలా రెఫర్ చేస్తారని ప్రశ్నించారు. దీనిని బట్టి కక్ష సాధింపు చర్యగా అర్థమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కడియం శ్రీహరి అదే ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని కౌశిక్ ఆక్షేపించారని తెలిపారు.

## యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

## భూసమస్యలపై రెవెన్యూ సదస్సు దరఖాస్థులను త్వరగా పరిష్కరించాలి.

జయశంకర్ భూపాలపల్లి. ప్రజా వీక్షణం, ఆగస్టు 27:

జిల్లాలో భూ దార్ కార్డుల జారీ కోసం చేపట్టిన రీ-సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు, 22ఏ నిషిద్ధ భూముల పై అర్జీలు, భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 31న రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై సమీక్ష సమావేశం జరగనున్నందున అధికారులు పూర్తి సమాచారంతో సన్నద్ధంగా ఉండాలని సూచించారు.జిల్లాలో గుర్తించిన 70 గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను నిబంధనల మేరకు పక్కాగా చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన కొలతలు నిర్వహించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వేకు సంబంధించిన ప్రభుత్వ జీవోలను అధికారులు పూర్తిగా అధ్యయనం చేసి అమలు చేయాలని తెలిపారు.అలాగే, 22ఏ నిషిద్ధ భూముల జాబితాలో నమోదైన ప్రభుత్వ, అటవీ, నీటిపారుదల, సింగరేణి తదితర భూములను నిబంధనల ప్రకారం పరిశీలించి అవసరమైన సవరణలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయరాదని, తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డుల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, సబ్ రిజిస్ట్రార్ బాలకిషన్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మంచుకొండల్లో మహా విలయం

నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. భోటే కోషి, త్రిశూలి నదుల వెంట ఉన్న గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇళ్లు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు వరద నీటిలో కొట్టుకుపోయాయి.ప్రకృతి విలయానికి ఇది సజీవ సాక్ష్యంగా నిలిచింది. గతంలో భారత్‌లో జరిగిన హిమానీ నదాలు ఉప్పొంగి న దానికి మించి అన్నట్లుగా ఈ విలయం ఉంది. ఊళ్లకు ఊళ్లే ధ్వంసం అయ్యాయి. కొండ ప్రాంతాలను కబళించి..కట్టడాలతో ప్రకృతిని దెబ్బతీసారు. దీంతో విలయం తీవ్రంగా ఉంది. ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోవడంతో ప్రజలు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయారు. పర్యాటకులు కూడా కొట్టుకు పోయారు. ఎంతమంది ఎక్కడెక్కడ పోయారో లెక్కకట్టడం ఇప్పట్లో అయ్యే పనికాదు. ఇది మనకు హెచ్చరికలాంటిది. ప్రకృతి విలయాలకు పరిష్కారం కనుగొనడం లేదు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా తీసిన ఏరియల్ వీడియోల్లో వరద విధ్వంసం భయానకంగా కనిపిస్తోంది. ఇళ్లు, మార్కెట్లతో కళకళలాడిన ప్రాంతాలు వరద తర్వాత బురద, శిథిలాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల గ్రామాలు ఉన్న ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. వరద ఉధృతికి అనేక ప్రాంతాల్లో ఇళ్ల కింది అంతస్తులు పూర్తిగా బురదలో కూరుకు పోయాయి. రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది. హిమాలయ దేశం నేపాల్‌లో సంభవించిన మెరుపు వరదలు వందల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. భోటే కోషి నది ఉప్పొంగడంతో అనేక జిల్లాలను వరద, బురద కలిసి ముంచెత్తింది. ఈ జలప్రళయానికి మంచుకొండల్లో భూకంపమే కారణమని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, హిమనీ సరస్సు బద్దలవడం వల్లే ఈ విపత్తు సంభవించినట్లు తాజాగా అమెరికా జియాలాజికల్ సర్వే తాజాగా వెల్లడించింది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి డేవిడ్ ఫిషర్ మాట్లాడుతూ.. మొత్తం గ్రామాలు, మార్కెట్ ప్రాంతాలు తుడిచిపెట్టుకుపోయాయని తెలిపారు. బుధవారం ఉదయం 8.37 గంటల సమయంలో టిబెట్‌లోని గోసాయిన్‌కుండ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తొలుత అమెరికా అధ్యయన సంస్థ అంచనా వేసింది. దాని ప్రభావంతో టిబెట్, నేపాల్ (సరిహద్దులోని పర్వత సమూహం నుంచి భారీ కొండ చరియ విరిగిపడినట్లు పేర్కొంది. అయితే, తాజాగా దీనిపై వివరణ ఇచ్చింది. కొండచరియలు విరిగిపడటం వల్లే ప్రకంపనలు సంభవించినట్లు తేలింది. హిమనీ సరస్సు బద్దలై భారీ మంచు చరియలు, రాళ్లు పడ్డాయి. దీంతో లిండే నది ఉప్పొంగి.. బోటే కోషి నదిలోకి వరద ఒక్కసారిగా దూసుకొచ్చిందని అమెరికా జియాలాజికల్ సర్వే స్పష్టం చేసింది. పర్వత ప్రాంతాల నుంచి భారీ పరిమాణంలో ఉన్న మంచు, రాళ్ల చరియలు విరిగిపడుతున్నట్లు శాటిలైట్ దృశ్యాల ద్వారా తెలిసిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు, ఈ వరదలను జర్మన్ రీసర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ విశ్లేషించింది. జల ప్రళయానికి దాదాపు 7 నిమిషాల ముందు 4.4 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు తాము గుర్తించామని తెలిపింది. ఆ వెంటనే భీకర వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తినట్లు పేర్కొంది.ఈ విపత్తులో ఇప్పటివరకు 157 మంది ప్రాణాలు కోల్పోయారు. వందల మంది గల్లంతయ్యారు. వీరిలో అత్యధికులు విదేశీయులే. భారత్ నుంచి 140 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. అటు టిబెట్ వైపు కూడా వరద తీవ్రత ఎక్కువగానే ఉంది. ఆ దేశంలో ముగ్గురు మరణించగా.. 553 మందికి పైగా గల్లంత య్యారు. హిమాలయ దేశం నేపాల్‌లో జలప్రళయం వెనుక సమాచార లోపం కూడా ఓ బలమైన కారణంగా కన్పిస్తోంది. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు వరద సంభవించినట్లు చైనాకు ముందే తెలిసినా తమను హెచ్చరించలేదని నేపాల్ గగ్గోలు పెడుతోంది. ఇరు దేశాల మధ్య ఈ సమాచారమార్పిడికి అధికారిక ఒప్పందం లేకపోవడంతో నేపాల్‌ను బీజింగ్ ముందస్తుగా అప్రమత్తం చేయలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, చైనా విషయంలో ఇప్పుడు భారత్‌ను కూడా ఇలాంటి సమస్యే వేధిస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తోన్న భారీ డ్యామ్‌తో మన ఈశాన్య రాష్ట్రాలకు కూడా నేపాల్ లాంటి ముప్పు పొంచి ఉందని మరోసారి నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేపాల్ కాలమానం ప్రకారం ఉదయం 8.15 గంటలకు టిబెట్‌లోని కెరుంగీ కౌంటీలో మెరుపు వరదలు సంభవించాయి. ఈ ఘటన జరిగిన దాదాపు 45 నిమిషాల తర్వాత నేపాల్‌కు వరదల విషయం తెలిసిందే. అంత సమయం ఉన్నా కూడా చైనా అధికారులు నేపాల్‌ను అప్రమత్తం చేయలేదట. కెరుంగీ నుంచి భారీగా వరదల నేపాల్ దిశగా పోటెత్తినట్లు కొంతమంది స్థానికుల నుంచి చివరకు విపత్తు నిర్వహణ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో వీరు హుటాహుటిన చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతుండగా.. అప్పటికే వరద నేపాల్ జిల్లాలను ముంచెత్తింది. మధ్యాహ్నం ఒంటిగంటకు చైనా నుంచి నేపాల్‌కు సమాచారం అందింది. టిబెట్ వైపు నదిలో కొండచరియలు విరిగి పడటంతో.. భోటేకోషీ, త్రిశూలి నదులకు ముప్పు ఏర్పడిందనేది దాని సారాంశం. టిబెట్‌లో వరదల గురించి బీజింగ్ ముందుగానే తెలుసుకున్నా.. ఆ విషయాన్ని చేరవేయకపోవడంతో పెను నష్టం వాటిల్లినట్లు నేపాల్ ఆరోపిస్తోంది. అయితే, ఈ విపత్తును చైనాను బాధ్యులను చేయలేమని, ఇరు దేశాల మధ్య ఆ ఒప్పందం లేదని నిపుణులు పేర్కొంటున్నారు.

## రగులుతున్న కృష్ణా జలాల వివాదం.. కానరాని పరిష్కారం ?

(హెచ్.ప్రతాప్)

కృష్ణా జలాలు మళ్లీ తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మధ్య ఉద్రిక్తతకు కారణమయ్యాయి. నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల విషయంలో రెండు రాష్ట్రాలు పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేయడం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కె ఆర్ ఎం బి)లో 2026--27 నీటి సంవత్సరానికి వినియోగంపై ఏకాభిప్రాయం కుదరకపోవడం తాజా పరిణామం. ఆగస్టు 26న ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ కుడి కాలువకు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, తెలంగాణ కూడా ఎడమ కాలువ వైపు సమాన పరిమాణంలో నీటిని విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ దీన్ని తాగునీటి అవసరాల కోసం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతితో చేపట్టామని పేర్కొనగా, తెలంగాణ ముందస్తు సమాచారం, అవసరమైన అనుమతులు లేకుండానే విడుదల జరిగిందని అభ్యంతరం వ్యక్తం చేసింది. కీలకంగా, ఆగస్టు 24న ఖ్రుంభ్ నీటి వినియోగంపై తుది నిర్ణయం తీసుకోకుండా సమావేశాన్ని సెప్టెంబర్ 4కు వాయిదా వేసింది. అందువల్ల తాజా విడుదల ట్రిబ్యూనల్ మధ్యంతర ఉత్తర్వుకు విరుద్ధమా అనే దానికంటే, ప్రస్తుత కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నియంత్రణలు, అనుమతి విధానాలకు అనుగుణంగా జరిగిందా అన్నదే తక్షణ ప్రశ్న. తాగునీటికి ప్రాధాన్యం ఇస్తూనే, ఏకపక్ష విడుదలలకు తావులేని స్పష్టమైన విధానం అవసరం. ఈ తాజా ఘర్షణ వెనుక సమస్య నిన్నటిది కాదు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత కృష్ణా జలాలపై తెలంగాణకు ప్రత్యేక వాటా ఎంత ఉండాలన్నది ప్రధాన వివాదంగా మారింది. తాత్కాలికంగా 66:34 నిష్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నీటి వినియోగం కొనసాగినా, అది శాశ్వత పరిష్కారం కాలేదు. తెలంగాణ తనకు మరింత వాటా దక్కాలని వాదిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ కూడా తన ప్రాజెక్టులు, సాగు, తాగునీటి అవసరాలను ప్రస్తావిస్తోంది. ఈ వివాదానికి చట్టపరమైన పరిష్కారం కోసం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్--ఈఈ వ్యవహరిస్తోంది. కేంద్రం 2023లో అదనపు టెరంస్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేసి, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల వినియోగం, పంపిణీ, నియంత్రణకు సంబంధించిన అంశాలను ట్రిబ్యునల్ పరిధిలోకి తీసుకువచ్చింది. ముఖ్యంగా తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ మధ్య పునర్విభజనకు సంబంధించిన అంశాలపై ట్రిబ్యునల్ నిర్ణయం కీలకం. 2025లో కేంద్రం ట్రిబ్యునల్ గడువును 2026 జూలై 31 వరకు పొడిగించింది. అయితే కేంద్ర జలశక్తి శాఖ 2025 డిసెంబరులో వెల్లడించిన సమాచారం ప్రకారం, అదనపు టెరంస్ ఆఫ్ రిఫరెన్స్పై ట్రిబ్యునల్ ఇంకా తుది నిర్ణయాన్ని కేంద్రానికి సమర్పించలేదు. అయితే ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు నీటి అవసరాలు ఆగవు. అందుకే మధ్యంతర నిర్వహణలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పాత్ర అత్యంత కీలకం. 2026 మేలో బోర్డు తాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 21 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 10 టీఎంసీలు కేటాయించింది. తాజాగా 2026--27 నీటి సంవత్సరానికి తెలంగాణ 112 టీఎంసీలు కోరగా, ఆంధ్రప్రదేశ్ అక్టోబర్ వరకు తాగునీటి అవసరాల కోసం 47 టీఎంసీలు కోరింది. ఆగస్టు సమావేశంలో ఏకాభిప్రాయం రాకపోవడంతో తదుపరి చర్చ సెప్టెంబర్ 4కు వాయిదా పడింది. ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతోంది. ట్రిబ్యునల్ తుది తీర్పు కోసం వేచి ఉండగా, ప్రతి నీటి విడుదల రాజకీయ వివాదంగా మారడం ఎంతకాలం? రిజర్వాయర్లలోకి వచ్చే నీరు, నిల్వలు, ప్రాజెక్టుల అవసరాలు, తాగునీటి డిమాండ్, సాగునీటి అవసరాలపై రియల్‌టైమ్ డేటా రెండు రాష్ట్రాలకు అందుబాటులో ఉండాలి. అత్యవసర తాగునీటి విడుదలకు స్పష్టమైన ప్రోటోకాల్ ఉండాలి. ఏ రాష్ట్రం ఎప్పుడు, ఎంత నీటిని వినియోగించుకోవచ్చో ముందుగానే నిర్ణయించే పారదర్శక వ్యవస్థ అవసరం. అంతేకాదు, నీటి కొరత పెరుగుతున్న నేపథ్యంలో కేవలం వాటా కోసం పోరాడటం సరిపోదు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం కూడా రెండు రాష్ట్రాల బాధ్యత. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి, పంటల వైవిధ్యీకరణ, సూక్ష్మ సాగునీటి పద్ధతులు, పట్టణాల్లో శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం వంటి చర్యలు భవిష్యత్ ఒత్తిడిని తగ్గించగలవు. కృష్ణా నీరు తెలంగాణకూ అవసరమే; ఆంధ్రప్రదేశ్‌కూ అవసరమే. కాబట్టి పరిష్కారం ఒక రాష్ట్రం గెలిచి మరొకటి ఓడిపోవడంలో లేదు. ట్రిబ్యునల్ శాశ్వత వాటాను నిర్ణయించాలి; కృష్ణా నదీ యాజమాన్య బోర్డు మధ్యంతర నిర్వహణను పారదర్శకంగా చేయాలి; రెండు రాష్ట్రాలు పరస్పర నమ్మకంతో ముందుకు సాగాలి. కృష్ణానది రాష్ట్ర సరిహద్దుల వద్ద ఆగదు. దాని నీటిని రాజకీయ రేఖలతో కాకుండా శాస్త్రీయ లెక్కలు, న్యాయబద్ధమైన వాటా, పారదర్శక నిర్వహణ, పరస్పర సహకారంతో పంచుకోవాల్సిన సమయం వచ్చింది. నీటి కోసం పోరాడటం తప్పనిసరి కావచ్చు; కానీ నీటిని పోరాటానికి కారణంగా మార్చుకోవడం మాత్రం అనివార్యం కాదు

## బొగ్గు మైనింగ్ లో కలిసి నడుద్దాం

**బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధం**

**కర్ణాటక ఇంధన మంత్రికి ప్రతిపాదించిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సానుకూలంగా స్పందించిన కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కెజె.జార్జ్**

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):

బొగ్గు మైనింగ్ లో కలిసి నిడుద్దామని బొగ్గు గనులలో జాయింట్ వెంచరుగా పనిచేయడానికి సింగరేణి సిద్ధంగా ఉందని కర్ణాటక ఇంధన మంత్రికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కెజె.జార్జ్‌తో గురువారం సమావేశం అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి బొగ్గు సరఫరా బొగ్గు కొనుగోళ్ళ చెల్లింపులు సాంకేతికత మార్పిడిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండుకు అనుగుణంగా తగినంత బొగ్గును అందించడం కోసం సింగరేణి సంస్థ కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలు ఒక జాయింట్ వెంచర్ (సంయుక్త భాగస్వామ్యం)గా కలిసి పని చేద్దామని భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కెజె.జార్జ్ కు ప్రతిపాదన చేశారు. పెరుగుతున్న కర్ణాటక విద్యుత్ అవసరాల నేపథ్యంలో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛత్తీస్ గఢ్, ఒడిషా రాష్ట్రాల్లో చేపట్టిన క్యాప్టివ్ కోల్ బ్లాక్ లలో బొగ్గు తవ్వకంలో అనుభవం కలిగిన సింగరేణి సంస్థతో ఆ బ్లాకుల్లో మైనింగ్ జరపడానికి ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి కలిసి ముందుకుపోతే బాగుంటుందని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు బొగ్గు మైనింగ్ లో దాదాపు 137 సంవత్సరాల అనుభవం ఉందని కనుక కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన బొగ్గు బ్లాక్ లలో మైనింగ్ జరపగలదని అలాగే కర్ణాటక రాష్ట్రానికి విద్యుత్ రంగంలో ఉన్న అపార అనుభవాన్ని సింగరేణి సంస్థ కూడా తాను చేపట్టబోయే పవర్ ప్లాంట్ ల నిర్వహణలో వినియోగించుకోవచ్చని ఈ విధంగా ఇరు రాష్ట్రాల ప్రభుత్వ సంస్థల పరస్పర సహకారంతో అభివృద్ధి విస్తరణ లక్ష్యంగా ఒక జాయింట్ వెంచర్ సంస్థగా సింగరేణి కె.పి.సి.ఎల్ కలిపి ఏర్పడే అవకాశంపై అధ్యయనం చేయాలని సూచించారు. దీనిపై కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జార్జ్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్న బొగ్గుపై కూడా చర్చించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్వహణకు తెలంగాణ నుంచి బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని కర్ణాటక మంత్రి జార్జ్ కోరారు. ఇందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరిగేలా చూస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సింగరేణి సంస్థ ఏడాదికి బొగ్గు లింకేజీ ద్వారా 10.54 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం కర్ణాటకలోని ఎర్ర మారుస్ థర్మల్ పవర్ ప్లాంట్ కు 5.24 మిలియన్ టన్నుల బొగ్గును పూర్తి లింకేజీ ద్వారా సరఫరా చేస్తుందని, పాక్షిక లింకేజీతో రాయచూరు లోని థర్మల్ పవర్ ప్లాంట్ కు 3.01 మిలియన్ టన్నుల బొగ్గు, బళ్ళారి యూనిట్-3 థర్మల్ ప్లాంట్ కు 2.29 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామని వివరించారు. రోజుకు కనీసం 4 రేకుల ద్వారా బొగ్గు సరఫరా జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో కర్ణాటక అడిషనల్ చీఫ్ సెక్రెటరీ గౌరవ్ గుప్తా, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, కెపిసిఎల్ ఎం.డి రాజేంద్ర చోళన్, కెపిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ నాగరాజు, సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న, జిఎం శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం:..రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా బాధితులకు రూ. 5.47 లక్షల ఆర్థిక సహాయం మంజూరు**

**తిరుమలదేవీపేట బాధితులకు అండగా నిలిచిన ప్రజాప్రతినిధులు**

టీ.నరసాపురం ఆగష్టు 27(ప్రజా వీక్షణం ):

ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడే నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రజాప్రతినిధుల నిజమైన బాధ్యత అని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకులకు మెరుగైన వైద్యం అందేలా చేయడమే లక్ష్యంగా తాము పనిచేశామని తెలుగుదేశం పార్టీ నాయకుడు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ తెలిపారు. ఏలూరు జిల్లా టీ.నరసాపురం మండలం తిరుమలదేవీపేట పంచాయతీకి చెందిన యువకులు రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో....ఈ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ”తిరుమలదేవీపేటకు చెందిన యువకులు దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారని తెలియగానే మా హృదయం ద్రవించుకుపోయింది. నిరుపేద కుటుంబాలు కావడంతో రోజువారీ వైద్య ఖర్చులు భరించలేక ఆ కుటుంబ సభ్యులు పడుతున్న వేదనను కళ్లారా చూశాను. వెంటనే ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకురావడంతో, క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాను.బాధితుల దుస్థితిని అర్థం చేసుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అత్యంత మానవతా దృక్పథంతో స్పందించారు. వెంటనే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్ ) ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కృషితో నేడు బాధితులకు ప్రాణాపాయం తప్పి, మెరుగైన వైద్యం అందే మార్గం సుగమమైంది” అని తోట లక్ష్మీనారాయణ సంతోషం వ్యక్తం చేశారు.అలాగే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక కృషి ఫలితంగా ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సీ ) జారీ చేయబడిందని, దీని ద్వారా బాధితులకు భారీగా ఆర్థిక సాయం అందిందని ఆయన తెలిపారు. అబ్బాదాసరి ధర్మారావు: వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి రూ. 2,56,682 మంజూరు. అంతేకాకుండా అబ్బాదాసరి భారత్ కుమార్: వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి రూ. 2,90,831 మంజూరు. (మొత్తం ఇద్దరు యువకులకు కలిపి సుమారు రూ. 5,47,513 ఆర్థిక సహాయం అందింది).



కష్టకాలంలో తమను ఆదుకోవడానికి ఎవరూ ముందుకు రాని సమయంలో.. తమ ఇంట విషాదం అలుముకుంటే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరియు తెలుగు యువత నాయకులు తోట లక్ష్మీనారాయణ తమ కుటుంబాలకు శ్రీరామరక్షలా నిలిచారని బాధితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రాణాపాయం నుండి తమ బిడ్డలను కాపాడటమే కాకుండా, పెద్ద ఎత్తున ఆర్థిక భారాన్ని తగ్గించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు మరియు రాత్రింబవళ్లు శ్రమించి సాయం అందేలా చేసిన తోట లక్ష్మీనారాయణ గారికి వారు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం బజాజ్ ఫైనాన్స్ ముసుగులో సాగుతున్న వసూళ్ల గూండాయిజం






### బజాజ్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన!

**జంగారెడ్డిగూడెం ఆగష్టు 27 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో బజాజ్ ఫైనాన్స్ రికవరీ సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాంతీయ అవసరాల కోసం ప్రైవేట్ సంస్థల వద్ద తీసుకున్న చిన్నపాటి రుణాలు పేద, మధ్యతరగతి ప్రజలపాలిట శాపంగా మారుతున్నాయి. వాయిదాలు చెల్లించ డం కొద్ది రోజులు ఆలస్యమైతే చాలు, ఈ సిబ్బంది తెగింపు చర్యలకు దిగుతూ అమానుషంగా ప్రవర్తిస్తు న్నారు. లోన్ తీసుకున్నవారితో ఎలాం టి సంబంధం లేని బంధువులు, మిత్రుల నంబర్లు సేకరించి వేధింపులకు గురిచేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థ రికవరీ ఏజెంట్లు అన్ని హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, సంబంధం లేని వ్యక్తులకూ ఫోన్లు చేస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ట్రూకాలర్‌లో ప్రభుత్వ అధికారుల పేర్లతో ఫేక్ నేమ్స్ క్రియేట్ చేసుకుని అమాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. "మీరు రోడ్డు మీద పడి చనిపోతారో, నూతిలో దూకేస్తారో మాకు అనవసరం... మా డబ్బులు మాకు కట్టి చావండి" అంటూ కొందరు ఏజెంట్లు ఆత్మహత్యలకు ప్రేరేపించేలా మాట్లాడు తున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఈ దారుణాలపై బాధితులు స్థానిక బజాజ్ ఫైనాన్స్ కార్యాలయానికి వెళ్లి నిలదీయగా... సిబ్బంది మరింత బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చారు. "మాకేమీ సంబంధం లేదు, పైనుంచి ఫోన్లు వస్తాయి" అంటూ చేతులు దులుపుకున్నారు. పైగా ప్రశ్నించిన వారిపైనే తిరిగి కేసులు పెడతామని మేనేజర్లు బెదిరింపులకు దిగడం గమనార్హం. న్యాయం జరగాలని కోరుతూ బాధితులు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అత్యవ సర నంబర్ 112కు సమాచారం అందించగా, నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తరలివెళ్లారు.

**ప్రజలకు అత్యవసర హెచ్చరిక:**

లోన్ యాప్‌లు, ప్రైవేట్ ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల అక్రమాలు శృతిమించుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మహిళల కాంటాక్ట్ నంబర్లను సేకరించి మానసిక వేధింపులకు గురిచేయడం చట్టరీత్యా నేరం. సెటిల్మెంట్లు అన్నీ అధికారిక బ్రాంచ్ ద్వారా రాతపూర్వకంగా మాత్ర మే జరగాలి. ఇలాంటి చట్టవిరు ద్ధమైన రికవరీ ముఠాలపై పోలీసు శాఖ తక్షణమే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఈ ఘటనపై జంగారెడ్డిగూడెం స్థానిక పోలీసు శాఖ వారు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దని రాజీవ్ కాలనీ ప్రజల విజ్ఞప్తి

**బాపట్ల : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల పట్టణం 11 వార్డ్ రాజీవ్ కాలనీలో సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దని కాలనీ ప్రజలు సంబంధిత అధికారులను కోరారు. జనావాస ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజల ఆరోగ్యం,భద్రతపై ఆందోళనలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కాలనీలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో కుటుంబాలు నివసిస్తున్నాయని,ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా టవర్ ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. పాఠశాలలు,ఇళ్లు,ఇతర నివాస ప్రాంతాలకు సమీపంలో టవర్ ఏర్పాటుపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సెల్ టవర్ ప్రతిపాదనను నిలిపివేయాలని,అవసరమైతే ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని ఎంపిక చేయాలని రాజీవ్ కాలనీ ప్రజలు డిమాండ్ చేశారు.



# ఏపీ హైకోర్ట్ న్యాయమూర్తి కృష్ణమోహన్ ను సత్కరించిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.

**చిలకలూరిపేట : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )**

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్ కృషి వల్ల బొప్పూడి కొండ పైన స్వయంభువుగా వెలసిన వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి నోచుకుంటుందని,కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం,టీటీడీ దేవస్థానాల అభివృద్ధికి ముందుకు రావడం ఈ ప్రాంత అదృష్టం అని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం బొప్పూడికొండ పైన జరిగిన యాగంలో,గాలిగొపురం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యాయమూర్తి కృష్ణమోహన్ దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. బైరా ప్రసాదరావు కుమార్తె ప్రిన్సిపాల్ బైరా సుజాత యాగ ద్రవ్యాలుఅందిం చారు. కుమారుడుప్రముఖవ్యాపార వేత్త బైరా దిలీప్ చక్రవర్తి అందించిన వస్త్రాలు,పూజ ద్రవ్యాలు అందుకున్న కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా కొండపై వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మామిడి నెహ్రూ,రావు రవితేజ,బైరా శ్రీను పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో ఘనంగా మాటూరి సత్యనారాయణ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవం

### అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు హాజరు

### నూతన వధూవరులను ఆశీర్వదించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**సత్తుపల్లి ఆగష్టు 27(ప్రజా వీక్షణం):**

సత్తుపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వేదికగా మాటూరి సత్యనారాయణ – శశికళ దంపతుల కుమార్తె వివాహ వేడుక అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా నిర్వహించబడింది. వివాహ వేడుకను పురస్కరించుకుని ఫంక్షన్ హాల్ ప్రాంగణమంతా విద్యుత్ దీపకాంతు లు, పూల అలంకరణలతో కళకళలా డగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఫంక్షన్ హాల్‌కి చేరుకోగానే, నిర్వాహకులు మరియు మాటూరి కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు ఆయనను ఆప్యా యంగా పలకరించారు .అనంతరం వేదికపైకి చేరుకున్న మెచ్చా నాగేశ్వరరావు నూతన వధూవరులను అక్షతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహ బంధం ఇరు కుటుంబాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తుందని, నూతన దంపతులు పరస్పర అవగాహనతో అన్యోన్యంగా ఉంటూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భగవంతుని కృపతో వారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనసారా దీవించారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు మాటూరి సత్యనారాయణ – శశికళ దంపతులను ఆప్యాయంగా పలకరించి, కుటుంబ సభ్యులకు తన ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వెంట పలువురు ప్రముఖులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రధానంగా దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, పసుమర్తి రాంబద్రం తదితరులు ఈ వేడుకలో ప్రత్యేకంగా పాల్గొని నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి వేడుక అనంతరం విచ్చేసిన అతిథులందరికీ నిర్వాహకులు ఘనంగా విందు ఏర్పాటు చేశారు. బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు ఒకేచోట చేరి ఆప్యాయంగా మాట్లాడుకుంటూ సహపంక్తి భోజనాలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లతో, వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా సాగిన ఈ వివాహ వేడుక సత్తుపల్లి ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# అంగన్వాడీ పాఠశాలలో ప్లేట్లు,గ్లాసులు అందజేత

**బాపట్ల : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )**

గురువారం బాపట్ల పట్టణంలోని సుబ్బారెడ్డి పాలెం లో ఉన్న అంగన్వాడీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని పిల్లలకు భోజనం చేయుటకు ఉపయోగపడే పళ్లెములు,గ్లాస్ లు మరియు స్నాక్స్ అందచేసి, పాఠశాలలో పని చేస్తున్న ఆమెకు చీర అందచేసి పిల్లలు చెప్పిన రైమ్స్,పాటలు విని సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ అవకాశం ఇచ్చినందుకు టీచర్ నాగలక్ష్మి కి,పిల్లల తల్లులకు ధన్యవాదములు తెలియచేశారు.




# నారా బ్రాహ్మణికి హృదయపూర్వక అభినందనలు!

### -- అభినందనలు తెలిపిన ప్రముఖ న్యాయవాది కురగంటి రాంబాబు

**నందిగామ, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతం నుండి ప్రముఖ న్యాయవాది కురగంటి రాంబాబు గారు నారా బ్రాహ్మణి గారి అపూర్వ విజయానికి ఘనంగా అభినందనలు తెలిపారు. విజయమనే ది ఒక్కరోజులో లభించే అద్భుతం కాదని, దాని వెనుక ఎన్నో సంవత్సరా ల విశేష కృషి, అంకితభావం, పట్టుదల, దార్శనికత మరియు పటిష్ట మైన నాయకత్వ లక్షణాలు దాగుంటా యని ఆయన అభిప్రాయపడ్డారు. అలాంటి ఒక విశిష్ట ప్రయాణానికి సముచిత గుర్తింపుగా, అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40 – 2026' జాబితాలో స్థానం సంపాదించుకున్న నారా బ్రాహ్మణి గారికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, బ్రాహ్మణి యొక్క ఈ ఘనత కేవలం ఒక సాధారణ పురస్కారం అందుకోవడం లేదా ఒక జాబితాలో చోటు దక్కించుకోవడం మాత్రమే కాదని స్పష్టం చేశారు. తన అసాధారణ ప్రతిభతో, నిరంతర కృషితో, వినూత్న ఆలోచనా విధానంతో సమాజంలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసి, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారనడానికి ఈ ఘనతే నిదర్శనమని కొనియాడారు. నేటి యువతకు, ము ఖ్యంగా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలనుకునే ప్రతి యువ మహిళకు ఆమె ప్రయాణం అత్యంత స్ఫూర్తిదా యకమని పేర్కొన్నా రు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని, సవాల్‌ను ఒక అవకాశంగా మలుచుకుంటూ, అప్పగించిన బాధ్యత లను విజయా లుగా తీర్చిదిద్దుకుంటూ ముందుకు సాగడమే నిజమైన నాయకత్వ లక్షణ మని కురగంటి రాంబాబు విశ్లేషి ంచారు. బ్రాహ్మణి సాధించిన ఈ అరుదైన గుర్తింపు ఆమె ఇప్పటివరకు చేసిన అసాధారణ కృషికి దక్కిన తగిన గౌరవం మాత్రమే కాదని, భవిష్యత్తులో ఆమె అందుకోబోయే మరెన్నో చారిత్రా త్మక విజయాలకు ఇదొక సుందరమైన ఆరంభం మాత్రమేనని ఆయన ఆశాభా వం వ్యక్తం చేశారు .అంతేకా కుండా, ఈ సందర్భాన్ని మరింత ప్రత్యే కంగా నిలిపే అంశం ఏమిటంటే.. వివాహ వార్షికోత్సవం వంటి వ్యక్తిగత ంగా ఎంతో సంతోషకరమైన, ముఖ్య మైన రోజే ఈ జాతీయ స్థాయి గుర్తిం పు లభించడం ఒక కుటుంబానికే కాకుండా, ఆమెను అభిమానించే ప్రతి ఒక్కరికీ ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించే చారిత్రాత్మక సందర్భమని రాంబాబు పేర్కొన్నారు. ఈ శుభసందర్భంగా నారా బ్రాహ్మణికి మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. మీ ప్రతిభకు, శ్రమకు లభించిన ఈ గుర్తింపు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను, మైలురాళ్లను అధిరోహించేందుకు గొప్ప ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. మీ భవిష్యత్ ప్రయాణం మరింత విజయవంతంగా, సమాజానికి మరింత అర్థవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. మీ విజయం రాబోయే రోజుల్లో ఎన్నో విజయాలకు స్ఫూర్తి కావాలని, మీ ప్రయాణం మరెందరికో చక్కని మార్గదర్శకం కావాలని, మరెన్నో అద్భుతమైన శిఖరాలు మీకోసం ఎదురుచూడాలని ఆశిస్తూ కురగంటి రాంబాబు తన శుభాకాంక్షలను ముగించారు.



# కొత్త కరెంటుస్తంభాలు ఏర్పాటు..

**దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం**

మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్నేళ్లుగా ఉన్న కరెంటు ఇనుప స్తంభాలను గురువా రం తొలగించి వాటి స్థానంలో కొత్త స్తం భాలను ఏర్పాటు చేశారు. తుప్పు పట్టి న ఇనుప స్తంభాల వల్ల వర్షం వస్తే ప్రమాదా లు జరుగుతాయని ఉద్దేశంతో ముంద స్తుగా ఆ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా సిమెంటు కరెంటు స్తం భాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.



ప్రజావీక్షణం
దినపత్రిక



# శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు పునఃప్రారంభం

బాపట్ల : ఆగస్టు 27 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులు పునఃప్రారంభమయ్యాయి. ఆలయాన్ని సుమారు రూ. 2.40 కోట్ల వ్యయంతో రాతి శిలలతో నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బూర్లే రామసుబ్బారావు గురువారం తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా శిల్పకళ ఉట్టిపడేలా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



# యూపీఐకి 10 సంవత్సరాలు -- సమాజానికి డిజిటల్ విశ్వాసం!

నందిగామ, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, భారతదేశ డిజిటల్ ప్రయాణంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని అడ్వకేట్ కురగంటి రాంబాబు పేర్కొన్నా రు. ఒకప్పుడు నగదు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు ఒక మొబైల్ ఫోన్‌తో క్షణాల్లో దేశంలోని ఏ మూల నుంచైనా చెల్లింపులు చేయగల స్థాయికి మన సమాజం చేరుకుందని తెలిపారు. చిన్న వ్యాపారి నుంచి పెద్ద సంస్థ వరకు, విద్యార్థి నుంచి వృద్ధుడి వరకు యూపీఐ ప్రతి ఒక్కరి ఆర్థిక లావాదేవీల్లో భాగమైందని ఆయన అన్నారు. అయితే, సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దాన్ని ఉపయోగించే మన బాధ్యత కూడా అంతే పెరగాలని రాంబాబు హెచ్చరించారు. యూపీఐని ఉపయోగించేటప్పుడు ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోకపోవడం, తెలియని లింకులు క్లిక్ చేయకపోవడం, అనుమానాస్పద లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. యూపీఐ కేవలం డబ్బు పంపే విధానం మాత్రమే కాదని, ఇది సమయం, పారదర్శకత, సౌలభ్యం మరియు ఆర్థిక సాధికారతకు ప్రతీక అని కొనియాడారు. రాబోయే రోజుల్లో డిజిటల్ భారతదేశం మరింత బలపడాలంటే సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డిజిటల్ అవగాహన, సైబర్ భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని అన్నారు. యూపీఐ పది సంవత్సరాల విజయాన్ని పురస్కరించుకుని, 'సులభమైన చెల్లింపు - సురక్షితమైన లావాదేవీ - బాధ్యతాయుతమైన డిజిటల్ సమాజం' అనే సంకల్పంతో అందరం ముందుకు సాగుదామని అడ్వకేట్ కురగంటి రాంబాబు పిలుపునిచ్చారు.

# పాలమూరు ముద్దుబిడ్డ సినీ నటుడు సుధాకర్ రెడ్డి కి అభినందనలు..

దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం

పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ, ధర్మపూర్ వాసి అయిన ఎదిరేపల్లి సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ తెలుగు సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఇప్పటివరకు సుమారు 25 చిత్రాలలో నటించి, 50కు పైగా టీవీ సీరియల్స్ మరియు వెబ్ సిరీస్‌లలో తన ప్రతిభను చాటుతూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన తన కళా ప్రస్థానంతో పాలమూరు ప్రతిష్టను తెలుగు తెరపై, వెండి తెరపై ప్రతిబింబింపజేస్తున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మా కళాశాలకు ఆహ్వానించి, విద్యార్థి విద్యార్థినులకు పరిచయం చేయడం జరిగింది. ఆయన సినీ ప్రయాణం, కష్టపడి ఎదిగిన విధానం, సాధించిన విజయాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాటలు విద్యార్థులకు ప్రేరణగా నిలిచాయి. మన జిల్లా గర్వకారణమైన సుధాకర్ రెడ్డి అందరూ అభినందించి, ఆశీర్వదించాలని, అలాగే ఆయనకు వెన్నంటి నిలబడి మన అందరి సహకారం తెలియజేయాలని జేపీఎన్సీ చైర్మన్ కె.ఎస్. రవికుమార్ కోరారు.




# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు జంగారెడ్డిగూడెంలో అఖండ స్వాగతం





## - పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా కూటమి నేతల పర్యటన

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జంగారెడ్డిగూడెం పర్యటన అత్యంత వైభవంగా, జనసంద్రాన్ని తలపించేలా కోలాహలంగా సాగింది. ఈ పర్యటనలో భాగంగా పోలవరం నియోజకవర్గ యువ శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఏలూరు ఎంపీకి ఘనంగా అఖండ స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జంగారెడ్డిగూడెం విచ్చేసిన సందర్భంగా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టా మహేష్ కుమార్ ని సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం గ్రామానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజులు విచ్చేశారు. అక్కడ స్థానిక రైతులు మరియు ప్రజల సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇరువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. శాస్త్రోక్తంగా రిబ్బన్ కట్ చేసి ఆ సొసైటీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైసన్నగూడెం మరియు జంగారెడ్డిగూడెం ప్రాంతాలకు చెందిన కూటమి నాయకులు, స్థానిక ప్రజలు ఎంపీని, ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ముఖ్యంగా జనసేన నాయకుడు పోల్నాటి బాబ్జి పోలవరం నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న యువ ఎమ్మెల్యే చిర్రి బాలరాజును శాలువాతో ఘనంగా సత్కరించి, తమ అప్యాయతను, కృతజ్ఞతను చాటుకున్నారు. సొసైటీ ప్రారంభోత్సవం అనంతరం శ్రీనివాసపురంలో కూటమి ప్రభుత్వం బీసీ వర్గాలకు చారిత్రాత్మ కంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించి న శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ శ్రీనివాసపురం సభ అశేష జనవాహినితో కిక్కిరిసిపోయింది. ఈ భారీ సభనుద్దేశించి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రసంగిస్తూ ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, సమాజంలో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం, సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి రాజకీయంగా, సామాజికంగా సముచిత స్థానం కల్పించిందని, ఇది బీసీల సువర్ణ యుగమని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి ప్రభుత్వ నాయకత్వం బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి పూర్తి సహకారంతో పోలవరం నియోజకవర్గాన్ని, ముఖ్యంగా జంగారెడ్డిగూడెం ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ చారిత్రాత్మక పర్యటన మరియు బహిరంగ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులతో పాటు అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, జనసేన పార్టీ అధ్యక్షులు రాకేష్, మరియు కూటమి పార్టీల రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పర్యటన అంతటా పండుగ వాతావరణం నెలకొనగా, కూటమి నేతల జై నినాదాలతో జంగారెడ్డిగూడెం మార్మోగింది.

# చింతలపూడి సర్వోత్తముఖాభివృద్ధే లక్ష్యం: మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

## చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్, స్థానిక సంస్థల ఎన్నికలు, డోర్-టూ-డోర్ కార్యక్రమంపై సుదీర్ఘ సమీక్ష

## నియోజకవర్గ ప్రగతికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని మంత్రి లోకేష్ భరోసా

అమరావతి / చింతలపూడి ఆగష్టు 27

(ప్రజా వీక్షణం)

రాష్ట్ర విద్యా, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రులుగా ప్రజల నడుమ చురుగ్గా వ్యవహరిస్తున్న నారా లోకేష్ ని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. చింతలపూడి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, రాబోయే కాలంలో చేపట్టవలసిన ప్రణాళికలు, స్థానిక సమస్యల పరిష్కారంపై ఈ సమావేశంలో అత్యంత కీలకంగా చర్చించారు. భవిష్యత్తులో చింతలపూడి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఈ సమావేశంలో పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు, కొత్తగా చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనపై ఒక సమగ్ర నివేదికను ఆయనతో పంచుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రగతే ప్రధాన ఎజెండా గా పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా నియోజకవర్గ రైతాంగానికి జీవనాడి లాంటి చింతలపూడి ఎత్తిపోతల పథకం (లిఫ్ట్ ఇరిగేషన్) పనులను వేగవంతం చేయడం మరియు రైతులకు సకాలంలో సాగునీరు అందేలా చూడటంపై ప్రత్యేకంగా చర్చించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం, విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే దిశానిర్దేశం పొందారు. ప్రజలతో మరింత మమేకం కావడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరువ చేసేందుకు వీలుగా 'డోర్-టూ-డోర్' కార్యక్రమం సమర్థవంతమైన నిర్వహణపై కూడా విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ వివరించిన అన్ని అంశాలను మంత్రి నారా లోకేష్ సానుకూలంగా ఆలకించారు. చింతలపూడి నియోజకవర్గ సర్వోత్తముఖాభివృద్ధికి ప్రభుత్వం తరఫునుంచి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి ఈ సందర్భంగా గట్టి హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా చింతలపూడి నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో మరిన్ని భారీ అభివృ ద్ధి కార్యక్రమాలు ఊపందు కోనున్నాయని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.



# ఏపిగుంటలో ఆధ్యాత్మిక శోభ :..

## వైభవంగా శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన!

ఏపిగుంట ఆగష్టు 27(ప్రజా వీక్షణం):



శ్రీ సీతారామచంద్రుల దివ్య నామస్మరణతో ఏపిగుంట గ్రామం మార్మోగింది. గ్రామంలోని పవిత్ర శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలంతా ఒక్కటై, కన్నులపండువగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా ముహూర్త బలం చూసి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లోకకల్యాణం, గ్రామ సుభిక్షం మరియు ప్రజల సౌభాగ్యం కొరకు వేద పండితులు ప్రత్యేక హోమాలు, జపాలు నిర్వహించారు. ఈ దివ్య కార్యక్రమానికి ఏపిగుంట గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ శంకుస్థాపనను తిలకించి శ్రీరాముని దర్శనం చేసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున క్యూలైన్లలో నిలబడ్డారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ స్వామివారి సేవలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులందరికీ ఘనంగా అన్నసమారాధన (మహా అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పందిళ్లు, తాగునీరు మరియు వడ్డన ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేశారు. గ్రామ యువకులు, పెద్దలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీరామచంద్రమూర్తి దివ్యానుగ్రహంతో, గ్రామస్థులందరి ఐకమత్యం మరియు సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులన్నీ ఎలాంటి విఘ్నాలు లేకుండా, అత్యంత సుందరంగా పూర్తి కావాలని ఆకాక్షించారు. అంతేకాకుండా రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన విజయవంతం కావడంతో ఏపిగుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఆలయ నిర్మాణం పూర్తయితే గ్రామానికి మరింత ఆధ్యాత్మిక ప్రాశస్త్యం చేకూరుతుందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# వీఆర్వోల కు రావలసిన

## ఐదు డీఏలను నిలిపివేయడాన్ని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది

### -డాక్టర్ గుదే రాజారావు

బాపట్ల : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )

గ్రామస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వీఆర్వోల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని నాయకులు గుదే రాజారావు అన్నారు.వారు చేసే న్యాయమైన పోరాటాలకు బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడు మద్దతిస్తుందని తెలియజేశారు.వీఆర్వోలు గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలు అందించడంతో పాటు ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం,ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం,వివిధ ధ్రువపత్రాలు,భూమి మరియు ఇతర రెవెన్యూ వ్యవహారాల్లో ప్రజలకు సహకరించడం వంటి అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు.ప్రజా కార్యక్రమాలు విజయవంతం కావడానికి వీఆర్వోల సేవలు అవసరం.. కానీ అదే వీఆర్వోలకు రావాల్సిన ఐదు డీఏలను నిలిపివేయడం ఎంతవరకు న్యాయం? అని రాజారావు ప్రశ్నించారు.వీఆర్వోల సేవలను ప్రభుత్వం అవసరమైనప్పుడు వినియోగించుకుని,వారి న్యాయమైన ఆర్థిక సమస్యలను మాత్రం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించడంతో పాటు వారి కుటుంబాల ఆర్థిక అవసరాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తక్షణమే స్పందించాలి.సొంత జిల్లాలోని వీఆర్వోలకు రావాల్సిన డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వోల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది.వీఆర్వోల పై ప్రభుత్వం మొండి వైఖరి వీడి, వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని, నిలిపివేసిన ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని రాజారావు డిమాండ్ చేశారు.ఉద్యోగుల హక్కులను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత. వీఆర్వోల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బహుజన సమాజ్ పార్టీ ఎల్లప్పుడూ వీఆర్వోల పక్షాన నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి నల్లమోతు శామ్యూల్ జాన్సన్, ఒంటినేని సంజీవరావు పాల్గొన్నారు.



# తపోవన్ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్..

దేవరకద్ర ఆగస్టు 27 ప్రజావిక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని డోకూరు గ్రామ సమీపంలో గల తపోవన్ హై స్కూల్ లో గురువారం ఆర్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కు టి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నాగేశం నర్సింహులు , రవి, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురు మూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, హేమలత, సరిత, జయంతి, స్వర్ణలత, మంజుల, నాగలక్ష్మి, విజయ శ్రీ, లిఖిత, అశ్విని, అభినయ పాల్గొన్నారు.




# ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ ను సన్మానించిన నాయకులు ..

దేవరకద్ర ఆగస్టు 27 ప్రజావిక్షణం

జోగులాంబ గద్వాల జిల్లా ర్రవల్లి మండల కేంద్రంలో అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ సెక్రెటరీ డాక్టర్ సంపత్ కుమార్,ని గురువారం ఓ బి సి రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్ టిసి శ్రీనివాస్ ముదిరాజు, ఆయనతోపాటు చంద్రమౌళి, జిల్లా కోఆర్డినేటర్ ఎంసీ నల్ల రెడ్డి, గద్వాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బి శంకర్, టిపిసిసి ఎస్సీ సెల్ జోగులాంబ జిల్లా చైర్మన్ రాజేంద్ర, కలిసి ఘనంగా శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మి పల్లి లో అట్ట హాసంగా రక్షా బంధన్ వేడుకలు..

## సోదర ప్రేమకు ప్రతీక లయన్ అశ్విని చంద్రశేఖర్..

దేవరకద్ర ఆగస్టు 27 ప్రజావిక్షణం

అన్నా చెల్లి, అక్కా తమ్ముడి అనుబంధానికి ప్రతీకైన రక్షా బంధన్ వేడుకలు దేవరకద్ర మండల పరిధిలోని లక్ష్మి పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం అట్ట హాసంగా ఘనంగా నిర్వహించారు. నేను నీకు రక్ష ... నీవు నాకు రక్ష మనందరం మన దేశానికి, ధర్మానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం మిఠాయిలు తినిపించుకొని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ యం ఎస్. కల్పన అధ్యక్షతన వేడుక లో ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను, రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరుల,సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతలకు రక్షా బంధన్ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్ర శేఖర్, టి. నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లో ఘనంగా వివాహ వేడుక...

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య!

నందిగామ, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):

హైదరాబాద్‌లోని ప్రముఖ హైటెక్ సిటీ, హైటెక్ కన్వెన్షన్ హాల్ వేదికగా గురువారం అత్యంత వైభవంగా జరిగిన వివాహ వేడుకలో నందిగామ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) తంగిరాల సౌమ్య విచ్చేసి సందడి చేశారు. ఈ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఆమె, నూతన వధూవరులకు తమ ఆశీస్సులను అందజేశారు. సేంతిని గ్రూప్ ఆఫ్ లిమిటెడ్ చైర్మన్ తిప్పిరినేని శేషగిరిరావు మనవడి వివాహ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కుటుంబ సభ్యులతో కలిసి వేదికపైకి విచ్చేసి, నూతన వధూవరులపై అక్షింతలు చల్లి సుఖసంతోభాలతో వర్ధిల్లాలని మనసారా దీవించారు. అనంతరం తిప్పిరినేని శేషగిరిరావు కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొనడంతో వివాహ వేడుకలో సందడి నెలకొంది.



# మాదకద్రవ్యాలు వద్దు.. చదువే ముద్దు

## కర్లపాలెం ఎస్సై రవీంద్ర

కర్లపాలెం : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )

మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 పై అవగాహన కార్యక్రమం బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పేరలి హైస్కూల్ లో నిర్వహించారు.ఈగల్ ఐజీ ఆర్ కె. రవికృష్ణ,ఈగల్ ఆపరేషన్ ఎస్పీ ఎం.మహేశ్వరరాజు, బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్,ఈగల్ అడ్మిన్ ఎస్పీ జి.స్వరూపారాణి ఆదేశాల మేరకు కర్లపాలెం ఎస్సై,ఈగల్ సెల్ బాపట్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆపరేషన్ చైతన్యం,ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్ మరియు ఈగల్ విధుల గురించి వివరించారు. గంజాయి,డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాలు,ఎన్డీపీఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు.గంజాయి సంబంధిత ఎలాంటి సమాచారం ఉన్నా 1972 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఎస్సై రవీంద్ర,డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ సాదిక్,పాఠశాల హెచ్ఎం యు.అపర్ణ, ఉపాధ్యాయులు,డిస్ట్రిక్ట్ ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధం

- ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రులు
- హెలిపాడ్ ఎత్తి పోతల పథకం కెనాల్ సభా స్థలాన్నీ పరిశీలించిన కలెక్టర్ అంకిత్
- పనులన్నీ సకాలంలో పూర్తిచేయాలి
- పినపాక ఎమ్మెల్యే పాయంతో కలిసి

అధికారులకు సూచనలు కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):

ఖమ్మం జిల్లా అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం ఈనెల 29న శనివారం ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు హజరుకానున్నారు. సీతారామా ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మించిన మారెళ్ల పాడు ఎత్తిపోతల పథకం పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో కలిసి గురువారం పరిశీలించారు. ముందుగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు భద్రాద్రి జిల్లా చేరుకునే అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరు ప్రాంతంలోని హెలిపాడ్ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న పనులపై సలహాలు, సూచనలు అదికారులకు తెలియజేశారు.అదేవిధంగా మంత్రులు ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో మారెళ్లపాడు ఎత్తి పోతల పథకం కెనాల్, గౌందిగూడెం-జీకొత్తూరు పల్లె ప్రకృతి ముందుగల ప్రాంతంలోని సభా స్థలాన్నీ పరిశీలించారు. ఈ క్రమంలో అక్కడ కొనసాగుతున్న పనులను త్వరితగదిన పూర్తి చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పథకం ప్రారంభోత్సవ సందర్భంగా పనులతీరు మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. మంత్రుల పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ వెంక టేశ్వరరావు, డీఈ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా సమానత్వ దినోత్సవం

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలోని డి.ఆర్. గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళా సమానత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు. ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గంధం వాణి అధ్యక్షత వహించారు. ప్రముఖ న్యాయవాది కాళ్ల లక్ష్మి మహిళా హక్కులు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాధ్యతల గురించి వివరించారు. కే. కనకదుర్గ మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు వై.జ్ఞాన ప్రసూనాంబ, వి.కుసుమకుమారి, ఎం.ఇందిరమ్మ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు. ముందుగా వక్తలను కళాశాల అధ్యాపకులు శాలువలతో ఘనంగా సత్కరించారు.




# సీత దయాకర్ రెడ్డిని కలిసిన చందు గౌడ్..

దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీత దయాకర్ రెడ్డి అక్క గారిని గురువా రం హైదరాబాద్ మధురాన గర్‌లో ని వారి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని ఆయ న అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా అక్క ఆరోగ్యం త్వరగా మెరు గుపడాలనిఆయన ఆకాంక్షించారు.



# నిరుద్యోగ యువతకు అండగా ఉంటా..





## దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్..

**దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం**

నిరుద్యోగ యువతకు తాను అండగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గం పరిధిలో కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జియంఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్స్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న యువతీ యువకుల కోసం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతు సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో 2015లో జియంఆర్ సేవా సమితిని స్థాపించామనిఆయన తెలిపారు.నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, వారికి ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అవసరమైన మార్గదర్శ కత్వం, శిక్షణ అందించాలనే ఉద్దేశం తో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించామనిఆయన పేర్కొన్నారు .ప్రస్తుతం అనేక మంది యువతీ యు వకులు ఉద్యోగ అవకాశాల కోసం ఎంతో కష్టపడి సిద్ధమవుతున్నారని, అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా హైదరా బాద్ వంటి నగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవడం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదన్నారు. అలాంటి నిరుద్యో గ యువతకు మన ప్రాంతంలోనే నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశ ంతో మన నియోజకవర్గంలో కొత్తకోట మరియు దేవరకద్రలో ఈ ఉచిత కోచింగ్ సెంటర్ లను ఏర్పాటు చేసిన ట్లుఆయన తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగా లకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్, నిపుణుల మార్గదర్శకత్వం, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఎంతో నైపుణ్యం కలిగిన ట్రైనర్స్ ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణం గా వెనుకబడకుండా వారికి అండగా నిలవడమే జీఎంఆర్ సేవా సమితి ప్రధాన లక్ష్యమనిఆయన తెలిపారు .నిరుద్యోగ యువతకు మరిన్ని అవకా శాలు కల్పించేందుకు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొన సాగిస్తామని, యువత తమ భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం కు చెందిన నిపుణులు, ట్రైనర్స్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, యువతి, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తదనంతరం శ్రీ. శ్రీ.శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో సవరణలు చేయాలి

## బాపట్ల జిల్లా ఇంచార్జ్ డిఆర్ఓ ఎస్ లవన్నకి వినతి పత్రం సమర్పించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా శాఖ.

**బాపట్ల : ఆగష్టు 27 ( ప్రజా వీక్షణం )**

రాష్ట్ర విద్యాశాఖ 24-08-2026న జారీ చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు అనేక ఇబ్బందులు కలిగించే అంశాలు ఉన్నందున, వాటిని వెంటనే సవరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బాపట్ల ( ఎస్ టీయు ) ప్రభుత్వాన్ని కోరింది.గురువారం ఎస్టీయు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి,ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సంఘం తెలిపింది.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌లో తగిన సవరణలు చేయాలని ఎస్టీయు కోరింది.ముఖ్యంగా, సీ - టెట్ మాదిరిగా స్పెషల్ టెట్ పరీక్షను ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించాలని, అలాగే ఉపాధ్యాయులు బోధించే సంబంధిత సబ్జెక్టుకు మాత్రమే టెట్ సిలబస్‌ను పరిమితం చేయాలని విజ్ఞప్తి చేసింది.అదేవిధంగా,డిపార్ట్మెంటల్ పరీక్షల మాదిరిగా టెట్ ఉత్తీర్ణత మార్కులను 40 శాతానికి పరిమితం చేయాలని సంఘం కోరింది.ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి,కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కూడా ఎస్టీయు డిమాండ్ చేసింది.పై డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, స్పెషల్ టెట్ నోటిఫికేషన్‌ను తక్షణమే సవరించేలా చర్యలు తీసుకోవాలని ఎస్టీయు విజ్ఞప్తి చేసింది.ఉపాధ్యాయుల సమస్యలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సంఘం కోరింది.ఈ విషయమై బాపట్ల జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం సమర్పించడమైనది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి అమర్నాథ్,రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ప్రభాకర్,బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్లు,ఆర్థిక కార్యదర్శి పివి నాగరాజ్,ఉపాధ్యాయుని కన్వీనర్ ఎన్ బి సుభాని,అసోసియేట్ ప్రెసిడెంట్ రత్న రాజు,ఉపాధ్యక్షులు బి నాగరాజు,బాపట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏవి నారాయణ శివాంజనేయులు ,కర్లపాలెం మండల అధ్యక్షులు గుడేరంకయ్య,ప్రధాన కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు,బాపట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు ముక్తేశ్వరావు,నగరం మండల అధ్యక్షులు శివయ్య,కట్ట సుబ్బారావు,భక్తులు వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్ రాజ్ కుమార్,జీవి సుబ్బారెడ్డి,పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్లీజ్.. బెనిఫిట్స్ ఇవ్వండి..

- పిఆర్సి అమలు చేయాలి
- పెండింగ్ బిల్స్ ను విడుదల చేయాలి
- జేఏసీ నాయకుల డిమాండ్
- కలెక్టరేట్ వద్ద మహాధర్నా సక్సెస్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):**

మాకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బిల్లున్ని వెంటనే విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత ప్రభుత్వం కూడా బెనిఫిట్స్ ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపిందన్నారు కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి మా బెనిఫిట్స్ మాకు ఇవ్వాలని వేడుకున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రక్కనున్న ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు అండ్ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటి కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొని తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా టీజేఈ జేఏసీ జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్యలు మాట్లాడు తూ పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే దశ లవారీగా నిరసన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. 2వ పిఆర్సి అమలు చేయడంతో పాటుగా ఆరు డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అ మలు చేయాలన్నారు. ఉద్యోగుల పెం డింగ్ బిల్స్ 2000 కోట్లు ప్రతి నెల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హెల్త్ స్కీంను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. తమ డిమాం డ్లను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృ తం అవుతుందన్నారు. వచ్చే నెల కూడా హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యో గులు జేఏసీ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి..తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన దీర్ఘకాలిక డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రి యాల్ ఉద్యోగుల సంఘం ఇచ్చిన రాష్ట్రవ్యాప్త ధర్నా కార్యక్రమాల పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు ఆయన హాజరై సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారి సమస్యలను పరిష్కరించడంలో పాలకు లు నిర్లక్ష్యం వహించడం సరికాద న్నారు. 2వ పీఆర్సీని వెంటనే ప్రకటిం చాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగుల జీవితాలకు భద్రత లేని సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరి ంచాలని, పూర్తి స్థాయి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను పకడ్బ ందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన హక్కు ల సాధన పోరాటాలకు సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు పలువురు పాల్గొన్నారు.







# ఫీజు బకాయిలు చెల్లించాలని రాస్తారోకో

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):**

ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు యువ మోర్చా ఆధ్వర్యంలో గురువారం అమరవీరుల స్తూపం బస్టాండ్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు జుజ్జూరు మోహన్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు 15 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిల వల్ల వేలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని రాష్ట్రంలోని ప్రతి ఒక్క విద్యార్థికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. 15 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించకపోతే యువ మోర్చా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉగ్రరూపంలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ కన్వీనర్ భీమల్ జైన్, బలగం శ్రీధర్, చుంచుపల్లి మండల నాయకులు, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు వీర ప్రతాప్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంగీలాల్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి రాజ్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు మహంకాళి శంకర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోల హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు పొదిల్లా శ్రీను, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి బాలసాని శివ, జిల్లా కార్యదర్శి ధారావత్ నరేష్, భద్రాద్రి జిల్లా కార్మిక సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణ, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్ కుమార్, యువ మోర్చా కార్యవర్గ సభ్యులు హరి ప్రసాద్, పాల్వంచ టౌన్ జనరల్ సెక్రెటరీ బానోత్ కుమార్, తాటికొండ కళ్యాణ్, బట్టు శివ, భూక్య మోహన్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తుకు భరోసా:...

## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

**ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి (ఆగష్టు 27):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనతోనే ప్రజలకు నిజమైన సంక్షేమం, వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని, ప్రజలందరి భవిష్యత్తుకు పూర్తి భరోసా లభిస్తుందని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. గురువారం జీలుగుమిల్లి మండలం ములగలంపల్లిలో కూటమి ప్రభుత్వం సాధించిన ఘనతలను, రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి బొరగం శ్రీనివాస్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించారు.ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడానికి గ్రామాల్లోకి వెళితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం కూడా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందుతూనే ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ప్రజా సంక్షేమం కోసం వినూత్నమైన, ప్రజోపయోగకరమైన పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుండటం పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల నాడి కూటమి ప్రభుత్వం వైపే ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ అత్యధిక స్థానాల్లో ఘన విజయం సాధిస్తారని బొరగం శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు నాయకులంతా సైనికులాగా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో టీడీపీ మండల అధ్యక్షులు సంకవల్లి సాయికృష్ణ, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, తెలుగు యువత మండల అధ్యక్షులు గుడెల్లి లక్ష్మీనారాయణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలరాజు, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బలగాని సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ గద్దె సుబ్రహ్మణ్యం, తెలుగు రైతు నాయకులు ఉండవల్లి కిరణ్, ఉండవల్లి రామకృష్ణ, మరీదు పండు, ఆకిరెడ్డి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకిరెడ్డి ప్రభాకర్, పోలవరం నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాప రవి, మరియు ఉడా కొండయ్య, ఈడ నాగు, పీతల వెంకటేశ్వరరావు, వెలగల అజయ్, దొంగ మురళి, బోలగాని అఖిల్, నరసింహమూర్తి తదితర కూటమి నాయకులు, వీరాభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ఎంపీపీ కోర్స పోచమ్మ

జీలుగుమిల్లి ఆగస్టు 27(ప్రజా వీక్షణం)

గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అందరూ సమన్వయంతో పనిచేసినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యపడుతుందని జీలుగుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) కోర్స పోచమ్మ స్పష్టం చేశారు. గురువారం జీలుగుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో కే. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం అత్యంత వైభవంగా మరియు చర్చనీయాంశంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ మల్లం వసంతరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి అవినీతికి తావులేకుండా చేరవేయడంలో అధికారుల బాధ్యత ఎంతో ఉందని ఎంపీపీ కోర్స పోచమ్మ గుర్తుచేశారు. అధికారుల నిరంతర కృషితోనే గ్రామాలు ఆదర్శవంతంగా మారుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్న తరుణంలో అనుభవాలను పంచుకున్నారు. ఎంపీటీసీ నాలీ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజలక్ష్యాల కోసం పనిచేశామని తెలిపారు. అధికారుల పూర్తి సహకారంతోనే గ్రామాల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని, తనకు ప్రజాసేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రజలకు, పార్టీ అధిబృందానికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, పదవీకాలం ముగియనున్న సందర్భంగా ప్రజాప్రతినిధులుగా ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశంతో ఎంపీటీసీ దంపతులు కంచర్ల ఉషారాణి – పాండు అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ సొంత నిధులతో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి కార్యాలయానికి బహుకరించారు. ఐదేళ్ల పాటు తమకు సంపూర్ణ సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి, ఎంపీటీసీ సభ్యులు సన్నం సురేష్, పూసం ఉదయ్, వెంకటలక్ష్మి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.




## ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తాం.. ఎమ్మెల్యే





దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం

ఆలయ నిర్మాణ కోసము తాను అని విధాల కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, తెలిపారు .నియోజకవర్గం పరిధిలో అడ్డాకుల మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా మహోత్సవ కార్యక్రమంలో గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, దంపతులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ, అడ్డాకుల పట్టణ ప్రజలకు పోచమ్మ తల్లి ఆలయం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అమ్మవారిని దర్శించుకోవడానికి రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు నూతనంగా అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా, వారి విజ్ఞప్తి మేరకు గ్రామ సమీపంలోని వెంచర్ యాజమాన్యంతో మాట్లాడి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో నూతన ఆలయ నిర్మాణం పూర్తిచేసుకుని, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనను అంగరంగ వైభవంగా నిర్వహించు కోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా నని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు అడ్డాకుల మండల ప్రజలతో పాటు దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## అశ్వారావుపేట ప్రజల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యం: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### 78 సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను సచివాలయంలో అందజేసిన ఎమ్మెల్యే

### వైద్య సహాయం కోసం నిరంతరం శ్రమిస్తున్న జననేత

అశ్వారావుపేట ఆగష్టు 27(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ , ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. అనారోగ్య ంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం కోరుతున్న నిరుపేద బాధిత కుటుంబాల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, ఆ సమస్యలను నేరుగా ప్రభుత్వ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన తీవ్ర అనారోగ్య బాధితుల నుంచి సేకరించిన మొత్తం 78 ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్ ) దరఖాస్తులను గురువారం నాడు ఆయన హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి స్వయంగా తీసుకువెళ్లారు. అక్కడ సంబంధిత అధికారులను కలిసి, ఆ దరఖాస్తులను అందజేసి బాధితులకు త్వరగా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ... సామాన్య కుటుంబాలకు ఖరీదైన వైద్య చికిత్సలు భారంగా మారుతున్నాయని, ఆ సమయంలో వారిపై పడుతున్న ఆర్థిక భారాన్ని పూర్తిగా దృష్టిలో



ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ప్రతిరోజు స్వీకరించడమే కాకుండా, వాటికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు సజావుగా పూర్తిచేసే కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఏ చిన్న సమస్యను కూడా కేవలం స్థానిక స్థాయికే పరిమితం చేయకుండా, అవసరమైన ప్రతిసారీ ప్రభుత్వ కార్యాలయాల దృష్టికి స్వయంగా తీసుకువెళ్లి వాటికి శాశ్వత పరిష్కారం లభించే వరకు విశ్రమించబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకూ సక్రమంగా అందేలా చూడటమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని జారె ఆదినారాయణ ఉద్ఘాటించారు.

## వడ్డీ వ్యాపారులపై ఉక్కుపాదం

### - వేధింపులకు గురి చేస్తే సహించేది లేదు

### - భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచన

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 27(ప్రజా వీక్షణం):

అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారిని ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసేవారిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రజల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి అనంతరం అధిక మొత్తాలను వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి రుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ప్రజలను బెదిరించడం వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే వ్యక్తులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.
ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రుణం తీసుకునే ముందు వడ్డీ తిరిగి చెల్లింపు విధానం తదితర వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు.
అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను ప్రలోభాలకు గురిచేసి వారి నుంచి డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మవద్దని ఉద్యోగాల కోసం ఎటువంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు ఇతర ఆర్థిక ప్రయోజనాల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్‌లు సోషల్ మీడియా ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు ఓటిపిలు పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## గూర కొండ గ్రామంలో సర్ పై గ్రామసభ.. ఓటర్లకు అవగాహన..

### జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్







దేవరకద్ర ఆగస్టు 27 ప్రజా విక్షణం

గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటర్ లిస్టులో తమ ఫోటో ఇతర వివరాలు సరిచూసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆయన అన్నారు. గురువారం మండల పరిధిలోని గురకొండ గ్రామంలో సర్పంచ్ దాసరి చేన్నమ్మ ఉసనప్ప, అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ --స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా, ఓటర్ల వివరాల సవరణ, కొత్తగా అర్హులైన ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన అంశాలపై గ్రామసభలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరూ తమ పేరు, వయస్సు, చిరునామా, ఫొటో తదితర వివరాలను పరిశీలించుకోవాలనిఆయన సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు, పొరపాట్లు ఉంటే సంబంధిత ఆధారాలతో సవరణ చేసుకోవాలని తెలిపారు. అలాగే 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలనిఆయన కోరారు. అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన వారు, అలాగే జాబితాలో వివరాల సవరణ అవసరమైన వారు నిర్ణీత ఫారాలు, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని ఆయన సూచించారు. గత రికార్డులతో ఓటర్ల వివరాల మ్యాపింగ్‌లో తేడాలు ఉన్నవారు, ధ్రువీకరణ అవసరమైన వారు సంబంధిత ఆధారాలను అందించాలనిఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయనకోరారు. గ్రామసభలో ప్రజలు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ఓటరు జాబితాపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, బీఎల్‌వోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# పోలవరం నియోజకవర్గంలో ఘనంగా వైయస్సార్సీపీ సీనియర్ నేత మనవరాలి వివాహం... నూతన వధువూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**ఏలూరు జిల్లా, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ పరిధిలోని బుట్టాయిగూడెం మండలం, కొమ్ముగూడెం గ్రామంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు యంగ్రప్రగడ రాధాకృష్ణమూర్తి (రాధయ్య) గారింట వివాహ వేడుక అట్టహాసంగా, అత్యంత వైభవంగా జరిగింది. రాధయ్య మనవరాలు యండ్రప్రగడ కీర్తిరత్న తులసి వివాహం నియోజకవర్గ ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వేద మంత్రాల నడుమ కనులపండువగా సాగింది. ఈ శుభకార్యానికి పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. నూతన వధువూవరులను స్వయంగా అక్షింతలు వేసి, మనసారా దీవించారు. వివాహ వేడుకలో భాగంగా తెల్లం బాలరాజు యండ్రప్రగడ రాధాకృష్ణమూర్తి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలతో మమేకమయ్యే ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధువూవరులను ఆశీర్వదించారు. ముఖ్యంగా బుట్టాయిగూడెం మాజీ సొసైటీ అధ్యక్షులు కలగర నాని గారు విచ్చేసి వధువూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వైయస్సార్సీపీ వివిధ స్థాయిల నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, వధూవరుల బంధువులు, కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు. పెళ్లి వేడుకతో కొమ్ముగూడెం గ్రామం లోని



యండ్రప్రగడ వారి ఇల్లు మరియు పరిసర ప్రాంతాలు బంధుమిత్రుల రాకతో కళకళలాడాయి. ఈ వేడుకలో అందరూ నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో అన్యోన్య దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. విచ్చేసిన అతిథులకు కుటుంబ సభ్యులు ఘనంగా ఆతిథ్యం ఇచ్చి సత్కరించారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన విశేషాలు నియోజకవర్గ రాజకీయ మరియు సామాజిక వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారాయి.

# విద్యార్థి లోకానికి రక్షణ కవచం: సైబర్ నేరాలు, 'శక్తి యాప్'పై ఏలూరు పోలీసుల బృహత్తర అవగాహన ఉద్యమం






## - ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో పాఠశాలల్లో జోరుగా చైతన్య సదస్సులు

## - ' చదువుల ద్వారా చైతన్యం -- చట్టం ద్వారా రక్షణ' నినాదంతో ముందుకు వెళ్తున్న పోలీస్ యంత్రాంగం

**ఏలూరు ఆగష్టు 27(ప్రజా వీక్షణం)**

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అదే స్థాయిలో నేరాల స్వరూపం కూడా వినూత్న మార్పులు సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలో నేటి విద్యార్థి లోకానికి కేవలం పాఠశాల విద్య మాత్రమే కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలు, చట్టాలు, రక్షణ పద్ధతులపై సంపూర్ణ అవగాహన ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐ పీ ఎస్ దృఢమైన సంకల్పంతో అడుగులు వేస్తున్నారు. ఆయన ఆదేశాలు మరియు మార్గదర్శకత్వానికి అనుగుణంగా ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం పాఠశాలలు మరియు విద్యాసంస్థలను వేదికగా చేసుకుని ఒక బృహత్తర అవగాహన ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సైబర్ నేరాలు, 'శక్తి యాప్' ప్రాముఖ్యత, మహిళా రక్షణ, మరియు నూతన చట్టాలపై జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తూ విద్యార్థులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ ప్రత్యేక చైతన్య కార్యక్రమంలో భాగంగా ఏలూరు నగరంలోని రద్దీ ప్రాంతమైన లక్ష్మీవారపుపేటలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో 'శక్తి టీం' సభ్యులు ప్రత్యక్షంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వందలాది మంది విద్యార్థినులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రస్తుత ఆధునిక సమాజంలో మహిళలు మరియు బాలికల రక్షణ కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'శక్తి యాప్' గురించి పూసగుచ్చినట్లు వివరించారు. ఆపద సమయంలో క్షణాల వ్యవధిలో పోలీసుల సహాయం పొందడానికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని స్మార్ట్‌ఫోన్లలో ప్రతి ఒక్కరూ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఆపద సమయాల్లో బటన్ నొక్కి పోలీసులకు సమాచారం ఎలా అందించాలనే అంశాలపై విద్యార్థినులకు సులభమైన రీతిలో అవగాహన కల్పించారు. మరోవైపు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణ మరియు ప్రత్యేక చొరవతో ప్రగడవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఒక విశేష అవగాహన సదస్సును అత్యంత ప్రభావవంతంగా నిర్వహించారు. "చదువుల ద్వారా చైతన్యం -- చట్టం ద్వారా రక్షణ" అనే నినాదాన్ని ప్రధాన ప్రాతిపదికగా చేసుకుని ఈ సదస్సు కొనసాగింది.

విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమ చుట్టూ జరుగుతున్న సామాజిక పరిణామాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా భారతీయ చట్టాలు తమ రక్షణ కోసం ఏ విధంగా కవచంలా నిలుస్తాయో అధికారులు చక్కటి ఉదాహరణలతో వివరించారు. ఈ సదస్సుల్లో భాగంగా, నేటి డిజిటల్ యుగంలో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్లు మరియు సోషల్ మీడియా వాడకం చిన్న వయసులోనే విపరీతంగా పెరిగిపోయిందని, ఈ తరుణంలో సైబర్ నేరగాళ్లు అమాయక విద్యార్థులను, యువతను ఏ విధంగా మోసాలకు గురిచేస్తున్నారో అధికారులు హెచ్చరించారు. ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు, ఫేక్ కాల్స్, లాటరీ పేరుతో వచ్చే మోసపూరిత లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని, ఫొటోలను అపరిచితులతో పంచుకోవద్దని స్పష్టమైన సూచనలు చేశారు. సమాజంలో మహిళలు మరియు బాలికలపై జరిగే అఘాయిత్యాలను, వేధింపులను అరికట్టడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని భరోసా కల్పించారు. విద్యార్థి దశలో ఏ చిన్న సమస్య ఎదురైనా, ఎవరి నుంచి అయినా వేధింపులు ఉన్నా, ఎలాంటి భయానికి తావులేకుండా వెంటనే ధైర్యంగా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేరాలను కఠినంగా అణచివేయడానికి, బాధితులకు వేగంగా న్యాయం చేకూర్చడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలు, వాటి ద్వారా లభించే రక్షణ కవచాల గురించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. చట్టాలపై అవగాహన ఉంటే ఎవరూ మనల్ని మోసం చేయలేరని తెలిపారు. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు మరియు ఇతర పోలీస్ హెల్ప్‌లైన్ సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటిని ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. "విద్యార్థి దశ అనేది ప్రతి ఒక్కరి బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది లాంటిది. ఈ లేత వయసులోనే విద్యార్థులు సైబర్ మోసాలు, నేరాల పట్ల సంపూర్ణ అప్రమత్తత కలిగి ఉంటేనే నేటి సమాజంలో సురక్షితంగా ఎదగగలరు. ఏ చిన్న ఇబ్బంది వచ్చినా బాలికలు భయపడకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలి అని అలాగే మీ రక్షణే మా ప్రథమ ప్రాధాన్యత." అంటూ పోలీస్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, 'శక్తి టీం' సభ్యులు మరియు వందలాది మంది విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా, ఆసక్తిగా పాల్గొని ఈ అవగాహన సదస్సును విజయవంతం చేశారు. భవిష్యత్తులోనూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న మరిన్ని పాఠశాలలు మరియు కళాశాలల్లో ఇలాంటి విజ్ఞానదాయకమైన, చైతన్యవంతమైన కార్యక్రమాలను మరింత విస్తృతంగా, పకడ్బందీగా నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బ్యాంకు ఉద్యోగస్తుల నిరసన హోరు... వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్!

**నందిగామ, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ గాంధీ సెంటర్‌లోని ప్రధాన రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ ఎదుట యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగస్తులు గురువారం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని, బ్యాంకుల వార్షిక ఆదాయంలో ఉద్యోగులకు పంచే లాభాల వాటాను అన్ని స్థాయిల వారికి సమానంగా కేటాయించాలని, అలాగే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ ఆందోళన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ప్రధాన శాఖ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ తదితర బ్యాంకులకు చెందిన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను అమలు చేయాలని నినాదాలు చేస్తూ హోరెత్తించారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.




# ఇండియా టుడే ర్యాంకింగ్స్‌లో ఉద్యాన విశ్వవిద్యాలయాల విభాగంలో డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయానికి అగ్రస్థానం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా వీక్షణం)**

ప్రతిష్ఠాత్మక ఇండియా టుడే--ఎండీఆర్ఏ ఉత్తమ కళాశాలల సర్వే--2026లో తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెంలోని డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం దేశంలోని ఉద్యాన విశ్వ విద్యాలయాల విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. అన్ని విభాగాలను కలిపి నిర్వహించిన జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో 32వ స్థానం, ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశ వ్యాప్తంగా ప్రముఖ విద్యాసంస్థల విద్యా ప్రమాణాలు, పరిశోధన, బోధన, ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు, ఫీజులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక సర్వేలో విశ్వవిద్యాలయం సాధించిన ఈ ర్యాంకు రాష్ట్రానికి, విశ్వ విద్యాలయానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ఘనతపై విశ్వ విద్యాలయ ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యాన విద్యతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల్లో నాణ్యమైన విద్యను అందించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధనలు నిర్వహించడం, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం వంటి అంశాలపై విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కృషికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపుగానే ఈ ర్యాంకును భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశ్వ విద్యాలయాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు సమష్టి కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి విశ్వ విద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి అంకితభావం, కృషి, పరిశోధనా దృక్పథం, విద్యా ప్రమాణాల పట్ల నిబద్ధతే ఈ విజయానికి ప్రధాన కారణమని వివరించారు.









# చైతన్య స్రవంతిలో సోషల్ మీడియా బాధ్యతలు...

## చింతలపూడి నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కొదమ వెంకటేశ్వరరావు నియామకం!

## గత 15 ఏళ్లుగా పార్టీ కోసం అంకితభావంతో సేవలు

**చింతలపూడి ఆగష్టు 27(ప్రజా వీక్షణం):**

తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న కొదమ వెంకటేశ్వరరావుకు పార్టీ హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించింది. చింతలపూడి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఆయన్ను నియమిస్తూ స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశ వేదికగా ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ తదితరుల సమక్షంలో ఈ ప్రకటన వెలువడింది. అలాగే గత 15 సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొదమ వెంకటేశ్వరరావు చూపుతున్న చొరవను, ఆయన నిబద్ధతను గుర్తించే పార్టీ ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు చంటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు



మరింత చేరువ చేస్తానని ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. తనకు ఈ అవకాశం రావడానికి సహకరించిన నాలుగు మండలాల పట్టణ అధ్యక్షులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కొదమ వెంకటేశ్వరరావు నియామకం పట్ల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. జంగారెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు కుక్కలు మాధవరావు, పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, మండల ఉపాధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యనారాయణ, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు ఆయనను ఘనంగా అభినందించారు.

# ఎస్ఐఆర్ ఫేజ్--2పై గ్రామసభ..

**దేవరకద్ర ,ఆగస్టు 27 ప్రజా వీక్షణం**

ఎస్ఐఆర్ ఫేజ్--2లో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామసభలో ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించడంతో పాటు ఎస్ఐఆర్ ఫేజ్--2 ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమన్వయంతో గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శశికళ, జిపి ఓ రాజు, కౌన్సిలర్లు గ్రామసభ లో బీఎల్ఓలు, బీఎల్ఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పొట్టా లక్ష్మికి రూ.1,04,037/- ఆర్థిక సహాయం మంజూరు!

### బాధిత కుటుంబానికి భరోసాగా నిలిచిన టీడీపీ నేతలు

**తిరుమలదేవిపేట ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):**

టీ.నరసాపురం మండలం తిరుమలదేవీపేట గ్రామానికి చెందిన పొట్టా లక్ష్మి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలోని సాయి స్ఫూర్తి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేద కుటుంబం పడుతున్న ఇబ్బందిని గుర్తించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో స్పందించి, తక్షణ సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. పొట్టా లక్ష్మి అనారోగ్య వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా స్పందించారు. ఆమె చికిత్స పొందుతున్న ఆసుపత్రికి నేరుగా వెళ్లి, వైద్యులతో మాట్లాడి లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పూర్తి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి వైద్య భద్రత కల్పించే దిశగా పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర టి?క్రార్ చైర్మన్ బొరాగం శ్రీనివాసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా సహాయం అందేలా యంత్రాంగంతో మాట్లాడి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్ష్మి వైద్యం కోసం రూ.1,04,037/- ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడంతో లక్ష్మి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కష్టకాలంలో తమను ఆదుకోవడమే కాకుండా, ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేసిన బొరాగం శ్రీనివాసులు అలాగే ఆసుపత్రికి వచ్చి పరామర్శించిన తోట లక్ష్మీనారాయణ మరియు ఇతర పార్టీ శ్రేణులకు బాధితులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నందిగామలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు.. వెల్లివిరిసిన సోదరభావం!

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించిన నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

### శాంతి, మానవత్వమే ప్రవక్త బోధనల ప్రధాన ఉద్దేశం: ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, ఆగస్టు 27 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. పట్టణంలోని 6వ వార్డు జండా చెట్టు ప్రాంతంలో ముస్లిం సోదరులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు, మత పెద్దల సందేశాలతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ పవిత్ర వేడుకకు నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం మరియు సమానత్వం వంటి విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. సమాజంలో మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రవక్త మహ్మద్ చూపిన సన్మార్గాన్ని అనుసరిస్తూ శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నందిగామ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసిమెలిసి జీవించేలా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని



తెలిపారు.ఈ మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య స్వయంగా పాల్గొని భోజనాన్ని వడ్డించారు. అనంతరం నిర్వాహకులు, మత పెద్దలు, స్థానికులతో ముచ్చటించి కార్యక్రమ విశేషాలను తెలుసుకున్నారు. పండుగ సందర్భంగా భారీగా తరలివచ్చిన ముస్లిం సోదరులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వార్డు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల పుణ్యాన నందిగామలోని జండా చెట్టు ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

## మహాదేవపురంలో రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లకు శ్రీకారం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 27, (ప్రజా వీక్షణం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 277వ డివిజన్ మహాదేవపురం పరిధిలోని కైసర్‌నగర్‌లో రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. సీఎంసీ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన నిధులతో శివాలయం రోడ్డుతో పాటు కాలనీలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొలను హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన రహదారుల నిర్మాణం, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.మహాదేవపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేయించిన కొలను హన్మంత్‌రెడ్డికి కాలనీ వాసులు, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవ్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, మేడ్చల్-మల్కాజ్‌గిరి ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు, మైనారిటీ నాయకులు షఫీ, సుల్తాన్ మీర్జా, దేవేందర్‌నగర్ అధ్యక్షుడు అఫ్జల్ భాయ్, వాలీ భాయ్, ఫారూఖ్‌ఖాన్, అజీమ్ భాయ్, మునావర్ భాయ్, ఝూఫర్, ఇమ్రాన్, అసిఫ్, మహేందర్, గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## జంగారెడ్డిగూడెంలో ఘనంగా సూర్యతేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం!

### పట్టణ ప్రజలకు అందుబాటులోకి అత్యాధునిక వైద్య సేవలు హాజరైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, చింతలపూడి, కొవ్వూరు ఎమ్మెల్యేలు మరియు ఆప్కాబ్ చైర్మన్






**జంగారెడ్డిగూడెం ఆగస్టు 27(ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా లోని జిల్లాలోని ప్రముఖ ప్రాంతమైన జంగారెడ్డిగూడెంలో ప్రజా రోగ్య రంగంలో మరో కీలక మైలురాయి నమోదైంది. గత ఐదు సంవత్సరాలుగా స్థానికంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన 'సూర్యతేజ హాస్పిటల్'ను, మరింత విస్తరించి అన్ని హంగులతో కూడిన 'ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'గా అత్యంత ఘనంగా పునఃప్రా రంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వైద్య నిపుణులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏలూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పుట్టా మహేష్ కుమార్,పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,చింతలపూడి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) సొంగ రోషన్ కుమార్, కొవ్వూరు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ముప్పిడి వెంకటేశ్వరరావు, మరియు రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ముఖ్య అతిథులుగా విచ్చేసి సూర్యతేజ హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన, అత్యవసర వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సూర్యతేజ హాస్పిటల్ అధునాతన వసతులతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ డాక్టర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎమర్జెన్సీ వైద్యం అందించడంలో ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, పట్టణ ప్రజలందరూ ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సూర్యతేజ హాస్పిటల్‌ను మరింత విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు నిర్వాహక వర్గం అంకితభావంతో పనిచేస్తోంది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఆసుపత్రి ఫౌండర్ అండ్ చైర్మన్లు కాసాని రామకృష్ణ, నూజల్ల హేమంత్ కుమార్, డైరెక్టర్లు పోలినాటి రవి కిషోర్ (రాజా), డాక్టర్ పసుపులేటి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు కూటమి నాయకులు హాజరై ఆసుపత్రి బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ప్రార ంభించిన ఈ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా జంగారెడ్డిగూడెం ప్రజలకు మరింత నమ్మకమైన, మెరుగైన వైద్యం అందుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జన్‌ధన్ డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లు

### 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను తెరిచిన ప్రజలు

### వివరాలను వెల్లడించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,ఆగస్ట్27( ప్రజా వీక్షణం):**

దేశవ్యాప్తంగా జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం డిపాజిట్లు రూ.3.17లక్షల కోట్లకు చేరాయి. 59 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలను ప్రజలు తెరిచారు. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. ఇది బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం అని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరీ పేర్కొన్నారు. మొత్తం ఖాతాల్లో 78 శాతం గ్రామీణ, నగర ప్రాంతాల్లో ఉండగా.. అందులో 56 శాతం ఖాతాలు మహిళల పేరిటే ఉండటం విశేషం. ఖాతాదారులకు ఇప్పటివరకూ 41.29 కోట్లకు పైగా రూపే డెబిట్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఖాతాల ద్వారా ఉచిత ప్రమాదబీమా, పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నారు. కనీస మొత్తం లేకుండానే రూ.10 వేల వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం, ముద్రా రుణాలు అందిస్తున్నారు. జన్ ధన్-ఆధార్- మొబైల్ అనుసంధానం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమ అవుతున్నాయి. 2014 ఆగస్టు 28న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఖాతాల వల్ల ప్రజలు భద్రంగా డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులువు అవుతుంది. జన్‌ధన్ ఖాతాలను కనీస నిల్వ లేకుండానే నిర్వహించుకోవచ్చు.. కానీ చెక్కు సౌకర్యం కావాలంటే మాత్రం ఖాతాలో కనీస బ్యాలన్స్ తప్పనిసరి నిబంధన విధించారు.

## నార్సింగి ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

### అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతులు..

### ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు

### నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**హైదరాబాద్, ఆగస్టు 27, ( ప్రజా వీక్షణం ):**

నార్సింగి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచడంతోపాటు ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా గురువారం నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి స్టేషన్ పనితీరు, ట్రాఫిక్ అమలు చర్యలు, ప్రమాదాల వివరాలు, మౌలిక వసతుల అవసరాలను సమీక్షించారు.తనిఖీలో భాగంగా స్టేషన్ ఆవరణ, సిబ్బంది విధులు, పని విధానాన్ని జాయింట్ సీపీ పరిశీలించారు. ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి బాధ్యతలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ట్రాఫిక్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.2025--26 సంవత్సరానికి సంబంధించిన ట్రాఫిక్ చలానాలు, రోడ్డు ప్రమాదాల కేసులు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలను ఆయన పరిశీలించి, గత గణాంకాలతో పోల్చి చూశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.నార్సింగి, పరిసర ప్రాంతాల్లో వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్ల విస్తరణ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, ప్రజా రవాణా సౌకర్యాల మెరుగుదల, ఇతర



రహదారి అభివృద్ధి చర్యలపై కూడా జాయింట్ సీపీ సమీక్షించారు. ట్రాఫిక్ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణలో కేవలం చలానాల విధింపుకే పరిమితం కాకుండా ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థ అందేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పనిచేసి నార్సింగి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు డీసీపీ టి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం



### - శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా అజేయ శతకం - శ్రీలంకతో డ్రాగా ముగిసిన రెండో టెస్ట్ - టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయిలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండిస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. 32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిబిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిద్దుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది.ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ వెంటనే షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. వర్షం అంతరాయం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం, భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం లోపించడం.. గిల్ సేన విజయాన్ని అడ్డుకున్నాయి.

## కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11

డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది.కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు.డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బులు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుండా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

## ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా

వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.



## అఫ్గాన్‌తో టి20 సిరీస్ కు అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది.భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరపున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరపున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరపున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.

## రవీంద్ర జడేజా చెత్త రికార్డ్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ కాలంలో అత్యధిక నోబాల్స్ వేసిన ఆటగాడిగా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో జడేజా 88 నోబాల్స్ వేసాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌లో జడేజా మొత్తం నాలుగు నోబాల్స్ వేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో మూడు నోబాల్స్ వేసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకటి వేసాడు. తొలి టెస్ట్‌లోనూ జడేజా నాలుగునో బాల్స్ వేసాడు. ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున నోబాల్స్ సంధించాడు. ఇందులో ఒకటి ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. దాంతో టెస్టు క్రికెట్‌లో ఒక స్పిన్నర్ అత్యధిక నో బాల్స్ వేసిన చెత్త రికార్డును జడేజా మూటగట్టుకున్నాడు. జడేజా తర్వాత రెండో స్థానంలో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ ఉన్నాడు.రెండో టెస్ట్‌లో జడేజాతో సహా భారత బౌలర్లంతా 10 నోబాల్స్ వేసారు. అఫ్గానిస్థాన్(14) తర్వాత అత్యధిక నోబాల్స్ వేసిన జట్టుగా భారత జట్టు అప్రతిష్టను మూటగట్టుకుంది.ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు.తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది.



ప్రజావీక్షణం
దినపత్రిక




# అల్లు అర్జున్‌కు అరుదైన గౌరవం

## ఫోర్బ్స్ మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన హీరో

అగ్రకథానాయకుడు అల్లు అర్జున్ మరో ఘనత సాధించారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఫోర్బ్స్ ఇండియా 'షోస్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్ పేజీపై ఆయన మెరిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, సినిమాలో కథ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. బాలీవుడ్, దక్షిణాది సినిమా లేదా మరే ఇతర ప్రాంతీయ సినిమా అయినా సరే.. బాక్సాఫీస్ వద్ద ఆదరణ పొందాలంటే కథే ప్రధానం. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా హిట్ అవుతుంది. కొత్త కథను ప్రేక్షకులకు అందించడమే అన్నిటికంటే ముఖ్యం' అని అల్లు అర్జున్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమాల్లోని నటీనటుల స్టార్‌డమ్ కంటే కూడా సరైన కథే చిత్ర విజయాన్ని నిర్ణయిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2025 జనవరి నుంచి 2026 మార్చి వరకు సినిమాలు, ఓటీటీ, క్రీడలు, సంగీతం, టెలివిజన్.. ఇలా వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100 మంది తారల జాబితాను 'షోస్టాపర్స్' పేరుతో ఫోర్బ్స్ ఇండియా తాజాగా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో ఇండస్ట్రీకి చెందిన పలువురు నటీనటులు చోటు దక్కించుకున్నారు. అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్ బచ్చన్, మోహన్ లాల్, రజనీకాంత్, రామ్ చరణ్, షారుక్ ఖాన్, ఆమిర్ ఖాన్, అక్షయ్ కుమార్, ఏఆర్ రెహమాన్, బాబీ దేవోల్, దుల్కర్ సల్మాన్, మాధవన్, రణ్‌వీర్ సింగ్, రిషబ్ శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనా రనౌత్ ఇందులో ఉన్నారు.

# టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్




భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియా కూతదకేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా తొలి రోజు భారీ ఓపెనింగ్స్ నమోదైనప్పటికీ, దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనూ సినిమాపై చిత్రబృందం చూపించిన విశ్వాసం భారీగా కనిపించింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ.2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది.ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు. కానీ విడుదలైన మొదటి రోజే టాక్ అంచనాలకు భిన్నంగా రావడంతో ఇప్పుడు బాక్సాఫీస్ రన్‌పై చర్చ సాగుతోంది.'టాక్సిక్'కు డివైడ్ టాక్ రావడంతో కొందరు నెటిజన్లు దిల్ రాజు భారీగా నష్టపోతారంటూ పోస్టులు పెడుతున్నారు. రూ.100 కోట్ల వరకు నష్టం వస్తుందని కూడా సోషల్ మీడియాలో లెక్కలు వైరల్ అవుతున్నాయి.

# రణబాలి రిలీజ్ అక్టోబర్16కు మార్పు

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు.తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. 'రణబాలి'ని సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా కాకుండా భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. 19వ శతాబ్దం నేపథ్యంలో కథ సాగుతుంది. ముఖ్యంగా బ్రిటిష్ పాలన కొనసాగుతున్న సమయంలో 1854 నుంచి 1878 మధ్య జరిగిన చారిత్రక పరిణామాలను ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు.

# మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

రంగస్థలంను మించి ఉంటుందంటూ ప్రచారం టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, రామ్ చరణ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ మరోసారి కలిస్తే బాక్సాఫీస్ వద్ద మరో భారీ సంచలనం నమోదవుతుందని అభిమానులు ఇప్పటికే అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కాంబినేషన్‌పై అభిమానులు ఎంతటి అంచనాలు పెట్టుకున్నా, వాటిని మించే స్థాయిలో సినిమా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం. సినిమా టైటిల్, కథాంశం, ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు సంబంధించిన వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తాజా టాక్ ప్రకారం, ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# సినిమా విజయం చిత్ర పరిశ్రమలో అందరిది



## ఇరుడుముడికి చిరంజీవి ప్రత్యేక అభినందనలు

ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది 'ఇరుముడి'. రవితేజ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ హిట్ సినిమాపై రివ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పెట్టిన క్యాప్షన్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా విజయం సాధిస్తే పరిశ్రమలో అందరికీ పండగే అని చెప్పిన చిరు.. 'ఈ పరిశ్రమ అందరిది.. ఏ కొందరిదో కాదు. మనం బతకాలి.. ఇతరులనూ బతికించాలి' అని పేర్కొన్నారు. ఇక 'ఇరుముడి' చిత్రబృందానికి చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన సోదరుడు రవితేజకు అభినందనలు. సినిమాను మొదటి నుంచి చివరి వరకు పూర్తిగా ఆస్వాదించా. రవితేజ అద్భుతంగా నటించాడు. ఈ సినిమా బాధ్యతను దర్శకుడు శివ




నిర్వాణ తన భుజాలపై వేసుకుని గొప్పగా తీర్చిదిద్దారు. సున్నితమైన భావోద్వేగాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది. బాలనటి నక్షత్రకు గొప్ప భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నా. 'ఇరుముడి'లో భాగమైన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు, నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు' అని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ చిత్ర విజయం అర్థమైనదని పేర్కొన్నారు. చిరు పోస్ట్‌పై రవితేజ స్పందించారు. 'అన్నయ్యా థాంక్యూ..' అంటూ హార్ట్ ఎమోజీలను జోడించి కృతజ్ఞతలు చెప్పారు. విడుదలైన నాటి నుంచి థియేటర్స్ హౌస్ ఫుల్‌తో కళకళలాడుతుండగా, ఆరో రోజు కూడా అదే జోరు కొనసాగింది. కొన్ని థియేటర్‌లలో ప్రస్తుతం ఉన్న సినిమాను తీసేసి 'ఇరుముడి' వేయాలంటూ పలువురు ప్రేక్షకులు ఆందోళన చేస్తున్నారు. మరికొన్ని చోట్ల సీట్లు సరిపోక కుర్చీలు తెచ్చుకుంటున్నారు. కొన్ని హాళ్లలో ఏకంగా భజనలు చేస్తున్నారు. ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com